THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

# గోలకొండ పత్రిక

Estd. 1926 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 306 ** హైద్రాబాద్, మంగళవారం, 23-11-1965 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

| | |
|---|---|
| సంవత్సరానికి | రు. 27-00 |
| అర్ధ సంవత్సరానికి | 14-00 |
| మూడు నెలలకు | 7-00 |
| విడిప్రతి | 7 పైసలు |
| ఆదివారం సంచిక | 10 పైసలు |

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

## కాశీయూనివర్సిటీ విద్యార్థుల తీవ్రాందోళన

వారణాసి, నవం 22: కాశీహిందూ విశ్వవిద్యాలయం విద్యార్థులు సమ్మెకు తలపడి ఈవేళ ప్రధాన ద్వారాన్ని అటకాయించి రాకపోకలను తమ స్వాధీనంలో ఉంచుకున్నారు. రిక్షాలు, సైకిళ్లు, చిన్న కార్లను మాత్రమే వారు లోనికి అనుమతిస్తున్నారు. చీఫ్ ప్రొక్టారు కార్యాలయములో ఒక గదిని విద్యార్థులు అక్రమించుకున్నారు. యూనివర్సిటీ అధికారులు ఈ ఆఫీసును మూసివేసి సిబ్బందిని తప్పించారు. ఆరు దినాలనుండి సాగుతున్న ఈ ఆందోళన రేపు యూనివర్సిటీ భవనాలపైనల్లి కండాలు కట్టడము, నిరాహార దీక్షలకు విస్తరిస్తుంది.

# యూనివర్సిటీలసవరణబిల్లు వాయిదా వేయాలనిఆందోళన

## సోవియట్ యూనియన్ నుండి జలాంతర్గాముల కొనుగోలు

న్యూఢిల్లీ, నవం 22

నేవీ మేరిన్‌లు ఇతర నౌకా సామగ్రిని సోవియట్ యూనియన్ నుండి కొనడానికి భారతదేశం ఒప్పందం చేసుకున్నదని రక్షణ మంత్రి వై. బి. చ్యవన్ నేడు లోకసభలో తెలిపారు.

హెచ్. వి. కామత్ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ ఒప్పందం విదేశాలను దేశ పరిస్థితులను దృష్ట్యా వెల్లడి చేయడానికి వీలు లేదన్నారు.

మరో ప్రశ్నకు ప్రాత మూలకంగా సమాధానమిస్తూ త్వరలో భారతదేశానికి రష్యన్ నౌకానిపుణులు రానున్నారని తెలిపారు. విశాఖపట్టణంలో నౌకా నిర్మాణ కర్మాగారానికై ఈ నిపుణులు ప్రాతి రిపోర్టును సిద్ధం చేయగలరు.

---

## అధిక వృష్టివల్ల దెబ్బతిన్న రోడ్లు, భవనాల మరమ్మత్తు

కేంద్ర సహాయం నిరాకరణ

హైదరాబాదు, నవం 22

శాసన సభలో ప్రశ్నల కాలములో కె. కె. న్యూమం తి శ్రీ యస్. రామచంద్రారెడ్డి గతసంవత్సరంలో అధిక వృష్టి వల్ల దెబ్బతిన్న రోడ్లను భవనాలను మరమ్మత్తు చేయ దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని 4 కోట్ల రూపాయల ప్రత్యేక సహాయాన్ని కోరగా వారు నిరాకరించారని తెలియజేశారు.

తిండవ భయిచాన్సు కమిషన్ సిఫార్సు ననుసరించి రాష్ట్ర ప్రభుత్వం కాటన్ సహాయనిధికి కేటాయించలేదిన ద్రవ్యము పూర్తిగా ఖర్చు అయిపోయి ఇలా కొరత పడినప్పుడే కేంద్ర సహాయము లభ్యమగునని కేంద్రం అన్నట్లుగా మంత్రి వివరించారు.

తదుపరి ప్రశ్నలకు సమాధానమిస్తూ రాష్ట్ర కాటన్ సహాయ నిధిలో 31-3-64 నాటికి 1.52 కోట్ల రూపాయలు మాత్రముండిన వని. పైగా కేంద్రం వారిచ్చు ద్రవ్య సహాయము పునర్నిర్మాణ తదితర సహాయ కార్యక్రమాలకు తప్ప వేరు పనులకు వినియోగించరాదని మంత్రి అన్నారు. ఈ విషయమై అనేకులు ప్రశ్నించారు వారిలో ఒకరు పునర్నిర్మాణ కార్యక్రమాలకే వారిచ్చు ద్రవ్యాన్ని వినియోగపరుస్తామని వచ్చి కేంద్రం నుండి ద్రవ్యసహాయమొందుకు పొందలేదని అడిగారు

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి తోకలంతినికొని మనకేదైనా ద్రవ్య సహాయం కలిగితే టట్టుగా ఉంటే అట్లు చెప్పవచ్చునని అన్నారు

మరియొకసభ్యుడు కేటాయింపబడిన నిధులను అయా సంవత్సరమే ఖర్చుపెట్టక ఎందుకు నిల్వపెట్టుకొనిరని ప్రశ్నించగా, అవసరానికిమించి ఖర్చు పెట్టుట ఉచితము కాదని రెవిన్యూ మంత్రి అన్నారు.

---

## వినోబాభావే నేపాల్ పర్యటన

కాట్మండు, నవం 22

భూదానయజ్ఞికుడు ఆచార్య వినోబాభావే వచ్చేవారిలో నేపాల్‌ను సందర్శించగలరని తెలుస్తున్నది.

---

## పురాతన వెండి నాణెములు లభ్యం

జాలఘాట్, నవం 22

జాలఘాట్ జిల్లాతిరోడివద్ద మాంగనీస్ గనుల ప్రాంతంలో తవ్వుచుండగా పర్షియన్ అక్షరాలుగల వెండి నాణెములు 654 లభించినవి.

ఇవి జాలఘాట్ ట్రెజరీలో భద్రపరచబడినవి.

## ఐదవ ఉక్కు కర్మాగారము

విశాఖపట్టణంలోనే ఏర్పరచ

ఐదుతుందని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, నవం 22

విశాఖపట్టణంలోనే ఐదవ ఉక్కు కర్మాగార నిర్మాణానికి కేంద్రప్రభుత్వము నిర్ణయించ లదన్న విశాఖానిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో వ్యక్తం చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇం) ఈవిషయమై ప్రతిపాదించిన తీర్మానంమీద ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ కేంద్రప్రభుత్వం ఆంగ్లో అమెరికన్ నిపుణుల బృందం సిఫారసుకు భిన్నంగా పోదని అన్నారు, అన్ని విధాలా ఈ కర్మాగార నిర్మాణానికి విశాఖపట్టణమే తగి ఉన్నదన్నారు. కాము ప్రధానికి ఈవిషయమై తెలిపారని వారు సుముఖంగా స్పందించారన్నారు.

---

## సల్ఫ్యూరిక్ ఆమ్లం ఉత్పత్తి

సోఫియా, నవం 22

బల్గేరియన్ శాస్త్రజ్ఞులు దూపొందించిన ఉత్పత్తి విధానాల మేరకు బల్గేరియాలో-అనేకచోట్ల సల్ఫ్యూరిక్ ఆమ్లం తయారుచేయబడుతున్నది ఫెనాల్ అనిటోన్ మొదలయినవాటి ఉత్పత్తికూడ తగుపద్ధతులను పాధనాలను రూపొందించుకున్నారు. ఏడాదికి లక్ష టన్నుల సల్ఫ్యూరిక్-ఆమ్లం ఉత్పత్తి చేసేందుకు సాధనాలను సమకూర్చుకుంటున్నారు.

ప్రపంచంలోని అత్యుత్తమమైన వాటికి సమాంతరమూ తీసిపోని సాధనాల సమూహాలు తయారుచేయబడినాయి. 'బాయిలింగ్ వెపర్ కొలిమి' 'కాంటాక్టు' పాధనము. 'మానో హైడ్రేట్ ఆఫ్ పార్పుల్' వంటి ముఖ్యమైన మూడు ఉత్పత్తి సాధనాలు సరికొత్తగా సృష్టించబడినవి. సల్ఫ్యూరిక్ ఆమ్లం ఉత్పత్తి సాధనాలు ఎగుమతి కూడా చేయబడుతాయి.

---

## అంతర్విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్

బెంగుళూరు దక్షిణమండల ఛాంపియన్‌షిప్పు

బెంగుళూరు, నవం 22

ఇక్కడ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో గత సాయంకాలం జరిగిన దక్షిణమండల అంతర్విశ్వవిద్యాలయ బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో బెంగుళూరుజట్టు మదరాసు జట్టును 72-62 స్కోరుతో ఓడించింది.

లోగడ జరిగిన సెమిఫైనల్స్ మ్యాచ్‌లో బెంగుళూరుజట్టు ప్రస్తుత ఛాంపియన్‌లయిన ఉస్మానియా విశ్వవిద్యాలయంజట్టును 64-54స్కోరుతో ఓడించింది. మరో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో మదరాసు మైసూరుపై విజయం పొందింది. స్కోరు 68-49.

---

## రోవర్కుకప్ ఫుట్‌బాల్

బొంబాయి, నవం 22

ఇక్కడ జరిగిన రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు రెండవ రౌండు మ్యాచ్‌లో హైదరాబాదు బెలిఫోన్స్ జట్టు బెంగుళూరుకు చెందిన 515 ఇ. ఎం. ఇ. వర్క్‌షాపుల జట్టును ఒక్క గోలు ఆధిక్యంతో ఓడించింది.

## పెండ్లి విందారగించిన 6 గురి మృతి

అనంతపురం జిల్లా గంగలపల్లి గ్రామంలో

హైదరాబాద్, నవం 22

అనంతపురంజిల్లా గంగలపల్లి గ్రామములో జరిగిన ఒకవివాహంలో విందారగించినవారిలో ఆరుగురు విషాక్త భోజన పదార్థాల వల్ల చనిపోయారు. మరో ఐదుగురు అసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

గత శనివారంనాడు ఈ దుర్ఘటన జరిగింది.

పడుపుతో వ్యక్తిగతమైన కోపతాపాలుగల ఒక స్త్రీ ఈ విషాక్త భోజనాలకు కారణమని అనుమానించబడుతున్నది. అక్కడ పరారీ అయింది.

---

## శక్తిమంతం కానున్న జపాన్ వైమానిక బలం

ఆసియాలోకెల్లా బలవత్తరం కాగలదని అంచనా

టోక్యో, నవం 22

జపాన్ ఆసియాలోకెల్లా శక్తి సంతమైన వైమానికబలాన్ని సమకూర్చుకొనున్నదని విశ్వసనీయ వర్గాలవల్ల వెల్లడవుతున్నది. దేశము మొత్తంలో వాయు కిషనులద్వారా ఉపరితలాన్ని రక్షించుకోగలిగే వైమానిక దళము పద్ధతిలో జపాన్ తన వైమానిక బలాన్ని శక్తివంతం చేసుకుంటుందని తెలుస్తున్నది. 1967నుండి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరం అంతర్గతంగా రక్షణబలాన్ని పెంపొందించుకొనే తృతీయ పంచవర్ష ప్రణాళికాకాలంనుండి ఈ కిషనులరక్షణ ప్రణాళిక మొదలవుతుంది.

ఉపరితలంనుండి గగనపథి లోకి చొచ్చుకొనిపోయేశత్రువులనిర్మించే 16 కంపెనీలను 24 సంఖ్యకు వృద్ధి చేస్తున్నారు. ఈప్రాజెక్టు పూర్తి కాగానే జపాన్ ఆసియాలోకెల్లా శక్తి వంతమైన వైమానిక బలాన్ని కలిగి వుంటుంది.

---

## రేడియేషన్ అపాయాలనుండి సంరక్షణ

మాస్కో, నవంబరు 22

సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు చెందిన భౌగోళ జీవశాస్త్ర పరిశోధనాలయములో పనిచేస్తున్నవారు రోదసీలో ప్రాణికైన ప్రాణవాయువు లోపమువల్లా, శాపక్రమము హఠాత్తుగా తగ్గుతూ, హెచ్చుతూ ఉండడం వల్లా, అతినీలలోహితాతీత, అయనీకృత ప్రసారాలవల్లా కలుగబోయే అపాయాలను గురించి పరిశోధనలు జరుపుతున్నారు. రేడియేషన్ అపాయాలను తట్టుకొనగలిగే స్థితిని మానవులలో కల్పించడానికికూడా వారు కృషి చేస్తున్నారు.

---

## భారత ఫుట్‌బాల్ జట్టు

ముగ్గురు రాష్ట్ర ఆటగాళ్ళకు పిలుపు

కలకత్తా, నవం 22

మనదేశంలో వర్ధమానమవుతున్న రష్యన్ ఫుట్‌బాల్ జట్టుకూ భారతఫుట్‌బాల్ జట్టుకూ మధ్య ఈనెల28వతేదీన జరిగే మూడవ అంతర్జాతీయపోటీలో భారత జట్టులో పాల్గొనడానికిగాను దేశమంతటనుంచి 22 మంది ఆటగాళ్ళను ఆహ్వానించారు. మద్రాసులో 28వ తేదీన ప్రారంభంకానున్న శిక్షణాశిబిరంలో వీరు పాల్గొంటారు. ఈవిధంగా పిలువబడ్డిన ఆటగాళ్ళలో ఆంధ్రప్రదేశుకు చెందినవారు ముగ్గురు వున్నారు. వారువీరు:-నయీమ్, సలీమ్, యూసుఫుఖాన్.

---

## ఆపడి మొదటి టాంకు

న్యూఢిల్లీ, నవం 22

ఆపడి కర్మాగారంనుండి ఉత్పత్తి చేయబడిన మొదటి టాంకు ఈ సంవత్సరాంతంలో విడుదలచేయబడగలదని నేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలుపబడినది.

# పప్రంచక్షామం సంభవ మనిశ్రీసేన్ హెచ్చరిక

## నిరోధించాలంటే ఏటా నాల్గు శాతం ప్రకారం 15సంవత్సరాలుఅధికోత్పత్తిసాధనమవసరమట

రోం, నవం 22

ఆహార రంగంలో ప్రపంచ భద్రత అంతోళనకరంగా ఉందని అధిక జనాభాగల దేశాల్లోనూ ప్రదేశాల్లోనూ వచ్చే ఐదుపదేళ్లలో తీవ్ర క్షామాలు సంభవించడము తప్పక పోవచ్చునని ప్రపంచాహార వ్యవసాయ సంస్థ డైరెక్టరు జనరల్ శ్రీ బి. ఆర్. సేన్ నేడు హెచ్చరించారు. ప్రపంచంలో నగం జనాభా పుష్టికరాహారం లేనందువల్లను, ఆకలిబాధ నివృత్తి లేనందువల్లను బాధలను భరిస్తున్నదని యీజనాభా సంఖ్య ఇంకా పెరుగుతున్నదని శ్రీ సేన్ తెలిపారు

గడచిన 7సంవత్సరాలుగా ప్రపంచ జనాభాలో తలసరి ఉత్పత్తి పెరుగనే లేదని వైగా మూరప్రాచ్య లాటిన్ అమెరికన్ దేశాల్లోనైతే ఉత్పత్తి 25 సంవత్సరాల క్రితంకన్న ఇప్పుడు తక్కువగాఉందనీ ఆయన నన్నప్రస్తావించారు.

రెండేళ్ళకాళపారి సమావేశమయ్యే 109దేశాల వ్యవసాయ మంత్రులలో కూడిన ప్రపంచాహార వ్యవసాయసంస్థ సమావేశాలను నేడు శ్రీ బి. ఆర్. సేన్ ప్రారంభిస్తూ ప్రపంచాహార పరిస్థితిని సమీక్షించారు అభివృద్ధి చెందుతున్న దేశాలు అలసటలేని లాభం లేని పరిస్థితి అని కూడా ఆయన హెచ్చరించారు.

ప్రపంచక్షామం సంభవించకుండా జాగ్రత్తపడాలంటే వచ్చే 15 సంవత్సరాలపాటు ఏటాదికి 4శాతం కొవ్వున ఆహారోత్పత్తి అధికం కావించాలని ప్రపంచజనాభా ఇప్పుడు ఏటా 2శ్నర శాతం చొప్పున పెరుగుతున్నదని శ్రీ బి. ఆర్. సేన్ చెప్పారు.

పారిశ్రామికీకరణ పథకాలు అందుకు అనువైన వ్యావసాయికోత్పత్తి పథకాలు లేనిదే ఆర్థికాభ్యున్నతిని సాధించజాలవని శ్రీ సేన్ పేర్కొన్నారు.

---

## మనీ సర్క్యులేషన్ స్కీముల రద్దు

శాసనసభలో బిల్లు ఆమోదం

హైదరాబాద్, నవంబరు 22

శాసనసభలో నేడు చర్చ జరిగిన తరువాత మనీ సర్క్యులేషన్ స్కీములను నిషేధించాలనే బిల్లును సభ ఆమోదించింది. అధిక సంఖ్యాకులైన జనులద్వారా కొందరు వ్యక్తులు మాత్రము ధనికులు కాగలిగే అవకాశము ఉన్న ఈలాంటి స్కీములు జనసాధారణానికి నష్టాన్ని సమకూరుస్తున్నాయని ఈబిల్లు వివరించింది.

ఈబిల్లుపై చర్చ జరిగిన సందర్భములో శ్రీ బి. విఠలాచార్య గోపాలకృష్ణయ్య (ఇండి) ప్రసంగిస్తూ ప్రభుత్వము స్వయముగా రాఫిల్ మొదలైన పాటిని ఏర్పాటుచేసి ప్రజలలో జూదముపై ఆసక్తి సన్నగిల్లేటట్లు చేయవలసినదని, సులభముగా అధిక ధనాన్ని ఆర్జించాలనే తత్వాన్ని పెంపొందిస్తున్నదని గుంటూరు జిల్లాలోనే రాఫిల్ పద్ధతిని నిషేధించడానికి ప్రభుత్వము ఒక ప్రత్యేక అధికారినే నియమించిందని విశదముగా విమర్శించారు.

శ్రీ సి. ఎస్. రేడ్డి మృతి

న్యూఢిల్లీ, నవం 22

ఈఉదయం ఢిల్లీసమీపాన జరిగిన ఒక ఇండియన్ ఏర్‌ఫోర్స్ విమాన ప్రమాదంలో పైలట్ ఆఫీసర్ జి. ఎస్. రేడ్డి చనిపోయారు. ఈప్రమాదముపై విచారణ జరుపుటకు ఆదేశించబడింది.

## లెవీపద్ధతి వివరాలు

లోకసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, నవంబరు 23

మన దేశములోనే అంతర్గతముగా సాధ్యమైనంత ఎక్కువ ధాన్యాన్ని సేకరణ చేయు దృష్ట్యా కేంద్రప్రభుత్వ తరపున, రాష్ట్ర ప్రభుత్వాల తరపున ధాన్యసేకరణ కార్యక్రమము చాలా తీవ్రము చేయబడిందని ఆహారశాఖ డిప్యూటిమంత్రి అబ్దుల్ ఘనీకి తెలియజేశారు. ధాన్యసేకరణ అదనముగా వండించు రాష్ట్రాలలోనే కాక ధాన్య ఉత్పత్తి కొరతగాకల రాష్ట్రాలలో కూడా జరుపబడునని, పప్పు, నీయ్యములోకూడా ఖరీఫ్ ముతధాన్యాలు కూడా సేకరింపబడునని ఆయన అన్నారు.

ధాన్య సేకరణ విధానములో రాష్ట్రాల మధ్య భేదముండేదను స్థూలముగా నిర్బంధ లెవీపద్ధతి ప్రకారము ఉత్పత్తిదార్లు మండి, మిల్లు యజమానులనుండి, వర్తకులనుండి కొనుగోలు చెయ్యాలన్న విషయమై ఆందరూ అమోదించారు.

## —+

## ఢిల్లీసమీపాన పైలట్ ఆఫీసరు జి. ఎస్. రేడ్డి మృతి

న్యూఢిల్లీ, నవం 22

ఈఉదయం ఢిల్లీసమీపాన జరిగిన ఒక ఇండియన్ ఏర్‌ఫోర్స్ విమాన ప్రమాదంలో పైలట్ ఆఫీసర్ జి. ఎస్. రేడ్డి చనిపోయారు. ఈప్రమాదముపై విచారణ జరుపుటకు ఆదేశించబడింది.

# శాసనమండలిలో ప్రతిపక్షాల వాకౌట్

## సెనేటు అత్యవసర సమావేశంలో తీవ్ర విమర్శ

హైదరాబాద్, నవంబరు 22

ఆంధ్రప్రదేశ్ శాసనమండలి నేడు ఉస్మానియా, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల సవరణ బిలును చర్చించడానికి ఉపక్రమించినప్పుడు ప్రతిపక్ష సభ్యులు సభనుండి వాకౌటు చేశారు. కాని తరువాత . న్ని నిమిషాలు గడిచాక తిరిగి సభలోకి వచ్చి చర్చలో పాల్గొన్నారు. కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా, అంతర్ విశ్వవిద్యాలయ బోర్డు అధ్యక్షులు డా॥ సి. పి. రామస్వామి అయ్యరు ఈబిల్లును పరిశీలించడం వాయిదా వేయాలని రాష్ట్రప్రభుత్వానికి సూచించిన దృష్ట్యా ఈ బిలును వాయిదా వేయాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు.

సభలో ప్రశ్నల కాలము ముగియగానే ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దుం మోహిద్దీన్ ఈ సవరణ బిల్లుపై ప్రసంగిస్తూ శ్రీ చాగ్లా, డా॥ రామస్వామి అయ్యర్ సూచనను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్ కూడా ఈ సవరణ మితీవ్రముగా ప్రతిఘటిస్తున్నందువల్ల బిల్లును వాయిదా వేయాలని ఆయన కోరారు.

సవరణబిల్లులోని ప్రధాన అంశము యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను ప్రభుత్వమే ఛాన్సలర్ ద్వారా పదవీచ్యుతుని చేయగలిగే నియమం కలదని కోరే అధికారాన్నిఇస్తూ ప్రస్తుతం సెనేటు నూచించే ముగ్గురు సభ్యుల ప్యానెల్ నుండి ఒకరిని వైస్ ఛాన్సలర్‌గా నియమించకుండా పైపద్ధతిని అవలంభించడం అభిలషణీయం కాదని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు,

అలాగే వైస్‌ఛాన్సలర్‌ను తొలగించే విధానంపై కూడా ప్రతిపక్ష సభ్యులు తమ అభ్యంతరాన్ని తెలిపుచ్చారు. సవరణబిల్లు ప్రకారం ఛాన్సలర్ స్వయంగా కాని వారి పేరిట ఏర్పాటు చేసిన వ్యక్తిద్వారా వైస్ ఛాన్సలర్ పై విచారణ జరిపించి తొలగించవచ్చు. వారినేటి చేయబడిన వ్యక్తిద్వారా కాకుండా ఒకహైకోర్టు జడ్జి ద్వారానే దర్యాప్తు జరుగాలని సభ్యులు సూచిస్తున్నారు.

సెనేట్ నుపుసర్వస్థీకరించి, అందులో విద్యాప్రతినిధులను తగ్గించడం కూడా సమంజసంకాదని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు,

సెషనల్ డెమోక్రాట్స్ నాయకుడు శ్రీ వి. వి. రాఘవాచారి చర్చలోపాల్గొంటూ ఈసవరణబిల్లును దేశంలోని ప్రముఖ పత్రికలన్నీ ఎంత విశిష్టంగా విమర్శించాయో ఉదాహరణలద్వారా వివరించారు, ప్రభుత్వం ఈప్రతిపాదన దృష్ట్యా బిల్లు పరిశీలనను వాయిదా వేయాలని ఆయనకోరారు,

ప్రతిపక్ష సభ్యుల విమర్శకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి సభ్యుల సూచనలను అంగీకరించలేదు, విశ్వవిద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తిపట్ల ప్రభుత్వానికి కూడా గౌరవ భావము ఉంది. కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లాకు ఈ సవరణబిల్లు గురించి వివరముగా జవాబు పంపించాము. ఆదేశబాబు ప్రతినోట దానిని డా॥ రామస్వామి అయ్యర్‌కు కూడా పంపించాము. విద్యాసంస్థలనుండి రాజకీయాలను తప్పించాలను ప్రభుత్వము అశక్తత పడుతున్నది. అందు కోసమే ఈబిల్లు ఉద్దేశించబడిందని, కాని సెటిలాత్మి ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యులను కలుసుకొని వారి అభ్యంతరాలను వివరముగా తెలుసుకుంటానని ముఖ్యమంత్రి చెప్పారు.

అప్పుడు ప్రతిపక్ష సభ్యులు వాక్ అవుట్ చేశారు కాని ఈబిల్లు జాయింట్ సెలక్టు కమిటీనుండి రెండోరీడింగ్‌కోసం మనవిద్యామంత్రి శ్రీ ఎ. బాలరామిరెడ్డి సభలో ప్రవేశ పెట్టినపుడు ప్రతిపక్ష సభ్యులు మళ్ళీ వెంటనే వచ్చేశారు.

సవరణబిల్లుపై జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ మాజీ వైస్‌ఛాన్సలర్ శ్రీ గోవిందరాజులు నాయుడు (నామినేటెడ్) ఈప్రభుత్వ ప్రయత్నాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ సవరణబిల్లు చారణమైన దని, ఆక్షేపాత్మకమైనదని, ఇలాంటి శాసనము భారతదేశంలోని విదేశాల్లోకాని ఇంతవరకు లేదని ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయాలలో వైస్‌ఛాన్సలర్‌లను నియమించడం, తొలగించడం సెనేట్-సిండికేట్‌లను పునర్వ్యవస్థీకరించడం మొదలైన చర్యలద్వారా ప్రభుత్వం విశ్వవిద్యాలయాలను వంశాయతీసమితి, పరిషత్తులు ఇంకా సహకారసంఘాల స్థాయికి దిగజార్చుతున్నదని శ్రీ నాయుడు విమర్శించారు. వైస్‌ఛాన్సలర్లను, సెనేట్‌లను, సిండికేట్లను ఇంకా ఇతర విద్యాసంస్థల వ్యక్తులను నియమించ సంప్రదించకుండా తొలగించడం ఈబిల్లును ఎలాగో ఆమోదింపవేయాలనే ప్రభుత్వ యత్నం తనకు అర్థం కావడంలేదని ఆయన ఆశ్చర్యం వెలిబుచ్చారు.

మొదట ఈవర్షను శ్రీ మక్దుం ప్రారంభిస్తూ ఈబిల్లు ఆమోదించబడితే ప్రముఖ ఉపాధ్యాయులు రాజీనామాలను సమర్పించడానికి సిద్ధంగావున్నారని, అలా తీవ్రపరిస్థితి ఏర్పడగలదని ఆయన హెచ్చరించారు.

డిప్యూటీచైర్మన్ శ్రీయస్-అనంధం ఈబిల్లును జాలవర్చుతూ ప్రభుత్వం

## ప్రాంతీయ పరిశోధనాలయం

## పరిశ్రమశాఖల సయోధ్య

## బెన్‌జైల్‌క్లోరైడ్ ప్లాంటును ప్రారంభిస్తూ ఇతోధికాభివృద్ధికై డా॥చెన్నారెడ్డి అభ్యర్థన

హైదరాబాదు, నవం 22

రోజుకు దాదాపు 800 కిలోల బెంజైల్‌క్లోరైడ్ ఉత్పాదక శక్తిగల ప్రాంతీయ పైపుప్లాంటుకు ఈవేళ శ్రీకారం చుట్టారు. ప్రాంతీయ పరిశోధనాలయములో రాష్ట్ర పరిశ్రమలమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. ఈ బెంజైల్‌క్లోరైడ్ ప్లాంటు వల్ల ఏటా 86లక్షలరూపాయల విలువ చేసే విదేశీమారక ద్రవ్యం ఆదా కాగలదుంకాబట్టి ఈ అత్యవసర పరిస్థితిలో ఈప్లాంటులవంటి నాటి ప్రాముఖ్యం ఎంతైనా వుందని డా॥ చెన్నారెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో రసాయనిక పరిశ్రమల అభివృద్ధికి ప్రాంతీయ పరిశోధనాలయం కావిస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.

ప్రతిరంగంలోనూ పోటీతో కూడిన నేటి ప్రపంచరీతిలో ఏదేశమూకూడా వేగవంతమైన ప్రగతికి అభివృద్ధి సాధనకు ఉద్దేశించే శాస్త్రీయ రంగాన్ని నిర్లక్ష్యం చేయజాలదనీ పరిశోధన రంగం ఎంతోముఖ్యమనీ డా॥ చెన్నారెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి నిమిత్తం ప్రాంతీయ పరిశోధనాలయానికి రాష్ట్ర పరిశ్రమలశాఖకు మధ్య ఇతోధిక సహకార సహకారాలుండాలని డా॥చెన్నారెడ్డి ఆశించారు.

ప్రాంతీయ పరిశోధనాలయం బైరెక్టర్ డా॥ జి.ఎస్. నిద్దు బెంజైల్‌క్లోరైడుప్లాంటు ఏర్పాటు జరిగిన పరిశోధనాకృషిని వివరించారు. నిరాఘాటంగా పడిస్తే ఈ ప్లాంటుద్వారాసే ఏటా 1.5 లక్షల విదేశీ మారకద్రవ్యం ఆదా కాగలదన్నారు. పవిసయం శాలలో ఎక్కువ దేశీయ విడి భాగాలతో ప్లాంటు ఏర్పాటైనట్లాయన చెప్పారు. రోజుకు 2టన్నుల బెంజైల్ క్లోరైడు తయారుచేసే వ్యాపార తరహా ప్లాంటును ప్రయోగపార్టీ స్థాపిస్తున్నదనీ ఒక ఏడాదిలోగా అది కూడా పని ప్రారంభిస్తుందనీ డా॥ నిద్దు తెలిపారు.

ప్లాంటు వ్యవహారాల సైంటిస్టు డా॥ అస్గర్ హుస్సేన్ ధన్యవాదాలర్పించారు.

(8 వ కాలం తరువాయి)

శ్రీ వి. బి. రాజగోపాల్ ప్రారంభించారు. ఈబిల్లు యూనివర్సిటీ స్వాతంత్ర్యాన్ని దెబ్బతీయడమేనని ముందు ఈ బిల్లును తెలంగాణా ప్రాంతీయసంఘానికి పంపవలసి ఉండాలని శ్రీనరోత్తమరెడ్డి (ఎం.పి.) విమర్శించారు. ఏడాది పాటు రాష్ట్రంలోనివసించిన వ్యక్తుడు యే పైనా సెనేటు ఎన్నికకు నమోదు కావచ్చునని నిబంధనను కూడా ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి చాలా పట్టుదలగా ఉనట్లు ఎమ్.ఎల్.సి. శ్రీ వి. వి. రాఘవాచారి పేర్కొని మనమూ సమస్యపై ఆందోళనసాగించాల్సిందేనన్నారు.

రేపుకూడా సెనేట్ సమావేశమౌతుంది.

## వీరయోధుల పౌరసన్మానం

హైదరాబాద్, నవం 22

ఆంధ్రప్రదేశ్ వీర యోధులకు ఈ సాయంత్రం నిజాం కళాశాల మైదానంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన పౌర సన్మానం జరిగి దేశ స్వాతంత్ర్య పరిరక్షణకు వారి దీక్షా దక్షతలకు జోహార్లర్పించబడ్డాయి.

మేజర్ శ్రీమతి పరోజనీ పుల్లారెడ్డివీరయోధులకు చార్మినారుముద్రకల వెండిశ్రీపాదాలనూ సన్మానపత్రాలనూ అందజేసి సత్కరించారు- వీరచక్ర పొందిన హవల్దార్ పోతరాజు, పరమవీరచక్ర పొందిన వ్యక్తియ లెఫ్టినెంట్ కర్నల్ ఎ-బి-జాతాపూరు పతిమణి శ్రీమతి ప్రవీణ్ జాతాపూరు హాజరైనారు-మేజరు ఎం-ఎం-ఖాన్ కరపున బ్రిగేడియర్ దురయిప్పా, బ్రిగేడియర్ గుర్బన్ కరపున వీర్కమెడోర్ రక్షణగార్లు మొమెంటోలు స్వీకరించారు.

శ్రీమతి ప్రవీణ్ జాతాపూర్ సభనుద్దేశించి ప్రసంగిస్తూ తన భర్త అజ్ఞానుసరణద్వారా దేశస్వాతంత్ర్య పరిరక్షణ జరిపి ఆయనఆశయం నెరవేర్చుకున్నారన్నది. హవల్దార్ పోతరాజు దేశ రక్షణయే తనకు కర్తవ్యదీక్షగా భావిస్తానన్నారు.

నిజాంకళాశాలమైదానంలో ప్రజలు హర్షధ్వానాలు, ఎక్.సి.సి. కేడెట్లు ఈ సన్మానాన్ని తిలకించారు. ఆంధ్రపూర్వరాష్ట్ర చార్మినారు నుండి ఈ వీరయోధుల ఊరేగింపు జరిగింది.

---

## వైస్‌ఛాన్సలర్‌ను ఛాన్సలరుతో గవర్నరుద్వారా నియమించడంలో తప్పేమిలేదని, ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వం గవర్నర్లకు పొరపాటు సలహా ఎలాఇస్తుందని వారు వాదించారు.

బిల్లులోని ఏడో సెక్షన్ ననుసరించి విశ్వవిద్యాలయ విధానం రూపొందించడంలోకూడా ప్రభుత్వ అదేశాలను ఇచ్చే అంశం విశ్వవిద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తి కి భిన్నంగా భగ్నపరుస్తుందని శ్రీయస్-సోమయాజులు అన్నారు-

ఉస్మానియాయూనివర్సిటీ సెనేట్ సభ్యుడుకూడా అయిన శ్రీ ఎ-సీతారామరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కానిస్తున్నట్టు సెనేట్ ఎన్నికల సవరణతోనాకాకుండా బిల్లు శీఘ్ర పరిశీలనకు మాలపట్ల ఆందోళన రేకెత్తి ప్రతిపక్షపుటిస్తున్నదని స్పష్టీకరించారు-

కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లా కోరికప్రకారంగానైనా కనీసం ఈబిల్లు పరిశీలనను వాయిదా వేయాలని శ్రీ వై-సి-సంగారెడ్డి అభ్యర్థించారు-

## ఉస్మానియా సెనేట్ సమావేశం

ఉస్మానియా విశ్వవిద్యాలయము సెనేట్ అత్యవసర సమావేశము ఈ మధ్యాహ్నం వైస్‌ఛాన్సలర్ డా॥ జి. ఎస్.రెడ్డి అధ్యక్షతన జరిగి అధ్యాపక వర్గం ఉద్యోగుల ఆందోళన దృష్ట్యా దేశములోని విజ్ఞుల అభిప్రాయం దృష్ట్యా యూనివర్సిటీల సవరణ బిల్లును వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర

## జడ్చర్ల కళాశాలలో నెహ్రూ జయంతి

జడ్చర్ల, నవం 22

స్థానిక కళాశాల విద్యార్థిసంఘము ప్రధాన శ్రీ జి. లక్ష్మణస్వామి, ప్రిన్సిపాల్ గారి అధ్యక్షతన శ్రీ జవహర్లాల్ నెహ్రూ 76వ జయంతి నిర్వహించబడింది.

కళాశాల ఆంగ్లభాషోపన్యాసకులు శ్రీ పుల్లారెడ్డిగారు నెహ్రూ కర్తవ్యమే మతంగా భావించాడన్నారు. బాలముంది ఆయనను మతరహితునిగా చిత్రిస్తారుగాని, మతం మాతం కర్తవ్యము, విధినిర్వహణన్న, మరే ధర్మాన్ని ప్రబోధిస్తుందీ అని ప్రశ్నించారు.

తెలుగు భాషోపన్యాసకులు శ్రీ వరవరరావు మాట్లాడుతూ నెహ్రూ కారణంగానే ఈనాటికింకా మూడో ప్రపంచయుద్ధం రాకుండా నిలిచిపోయిందని. ఆయన జీవితమంతా దేశములో ప్రజాస్వామ్యం, సామ్యవాదం, మత నిరపేక్షతలేని ప్రభుత్వ విధానము శాస్త్రీయ దృక్పథం నెలకొనడానికి, ప్రపంచంలో శాంతి సహకారాలు నెలకొనడానికి ధారపోశాడన్నారు.

వాణిజ్య శాస్త్రోపన్యాసకులు శ్రీ పద్మనాభరావుగారు, భారతదేశము ఆసియా జ్యోతియైన బుద్ధుణ్ణి కన్నందుకేకాదు ప్రపంచజ్యోతి జవహర్లాలును కన్నందుకు కూడ గర్విస్తుందన్నారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశీలిత్వాన్ని వివరించారు.

సైన్సు లెక్చరర్ శ్రీ ప్రభు నెహ్రూ జీవితం గురించి ఇదివరకెన్నడూ వినియుండని ఆయన అభ్యుదయశీల శీలత్వానికి సంబంధించిన సంఘటనలుచెప్పారు. ఆనందమయి అనువామె నెహ్రూకి ఆధ్యాత్మగురువనీ, ప్రభుదత్త బహ్మచారి అనుయోగి ఆయన స్నేహితుడనీ, వారిమండి నెహ్రూ గొప్ప యోగానుభవాలను పొందాడనీ అన్నారు. నెహ్రూ నిజంగా 'యోగి' అని అన్నారాయన.

విద్యార్థి సంఘాధ్యక్షులు శ్రీ జి. పుల్లారెడ్డి నెహ్రూ ప్రపంచ పౌరుడని ప్రశంసించారు. మరికొందరు విద్యార్థులు కూడ ఈసందర్భమున ప్రసంగించారు. అధ్యక్షోపన్యాసంలో ప్రిన్సిపాలుగారు నెహ్రూ సమయపాలన, విధినిర్వహణ, శ్రమశీలత అనవి విద్యార్థి లోకానికి సందేశాలుగా అచరించి చూపిపోయారన్నారు. ఆయన సంపదలతో తులతూగే యింట్లోపుట్టి ప్రత్యేకంగా చదువుకొని పాశ్చాత్య దేశాల్లో పెరిగినా ఆయన హృదయం భారత పీడిత ప్రజలపట్ల స్పందించిందన్నారు. మార్క్స్ ప్రభావం ఆయనను విప్లవ సామ్యవాదినిచేస్తే మహాత్ముని ప్రభావం విచక్షణగల సహజీవన కార్యవాదిగా మార్చిందన్నారు.

## పాకివారలు, సఫాయి వారలు హరిజనుల సందేశం

హరిజన సేవకసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 22

సఫాయివనివారలు పాకివనివారల అభివృద్ధికి హరిజనులు ఇతర వెనుకబడినవర్గాల అభివృద్ధికి అఖిలభారత హరిజన సేవక్ సంఘం నిర్ణయించింది. పట్టణ ప్రాంతాలలోని పాకివారల సంక్షేమానికి కృషిచేసే వారికి ఇతరవృత్తుల చూపడానికి ఈ సంఘం ప్రయత్నించగలదు. గ్రామీణ ప్రాంతాలలో సహకార ప్రాతిపదికపై చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుచేసి హరిజనులకు వానిలో పని కల్పించుటకు ఈ సంఘం తోడ్పడ లదు. ప్లానింగు కమిషన్ సభ్యుడు ప్రతిలకుసింగు ఇట్టి స్వచ్ఛంద సంస్థలు హరిజనులు ఇతర వెనుకబడిన వర్గాల అభివృద్ధికి తోడ్పడగలవని ప్లానింగు కమిషన్ సమాజంలోని ఇట్టి బలహీనవర్గాలకు తోడ్పడదలుస్తున్నదని తెలిపారు. నాల్గవ ప్రణాళికలో ఈ వర్గాలు సంక్షేమానికి రు. 188 కోట్లకు ప్రత్యేకించడం జరుగుతున్నది.

## భువనగిరి జగదేకపురం రోడ్డు

గ్రామాల ప్రయాణికుల ఆగచాట్లు

భువనగిరి, నవంబర్ 22

భువనగిరి నుండి జగదేకపురం వరకు రహదారి శాఖవారు ప్రాంతాల ప్రజల, ప్రయాణానికి కరులకులు రావాణకు రోడ్డు మార్గమునిర్మాణం చేసిదాదాపు 10 సంవత్సరములు కావచ్చుచున్నది. కాని, ప్రాంతాల ప్రజల ప్రయాణ సౌకర్యాలలోనం, ఆర్. టి. సి. అధికారుల ఇంతవరకు బస్సులను నడిపించే ఏర్పాటు చేయలేదు అందువల్ల దాదాపు 100 గ్రామాల ప్రజలు అగచాట్లకులోనై రాకపోకలకును. వ్యాపారికాల తగిన వసతులు లేకనైనందిన కార్యములకు నానా బాధలుపడుచున్నారు.

ఆర్. టి. సి. బస్సులు నడ్పలంటే రోడ్డుపై ప్రయాణపు బస్సులు విచ్చలవిడిగా. వారి ఇష్టమువచ్చినట్లు నడుపుకొంటున్నారు.

## గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

23నవంబరు 1965 మంగళవారం

## అయూబ్ ఖాన్‌తో సంప్రదింపులు

—o—

ఒక వైపున పాకిస్తాన్ ప్రతిరోజు యుద్ధవిరమణ రేఖను అతిక్రమించుచున్నందువలన పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో సమావేశము కావడానికి యిది తగిన సమయము కాదని తాము భావించుచున్నట్లు ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి మొన్న శనివారము నాడు మదరాసులో ఒక పెద్ద బహిరంగసభలో మాట్లాడుచు ప్రకటించారు. భారత ప్రధాన మంత్రి, పాకిస్తాన్ అధ్యక్షుడు తమ దేశములోని తాష్కెంట్‌లో సమావేశము కావడానికి సోవియట్ రష్యా ప్రధాని ప్రయత్నించుచుండడము, సోవియట్ ప్రధానిచేసిన యీ ప్రతిపాదనను యెంతో కాలము తరువాత యిటీవలనే పాకిస్తాన్ అంగీకరించినట్లు వార్తలు వెలువడడము అందరికి తెలిసినదే. భారత-పాకిస్తాన్ సరిహద్దు మీద సంఘర్షణలు జరుగుచున్నవని, యీ సంఘర్షణలలో పాకిస్తాన్ మన పౌరుల మీద దాడులు జరిపి, హత్యలు చేయుచున్నదని, యిటువంటి పరిస్థితులయందు మన రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగు పరచడానికి యిప్పుడు చర్చలు జరుపడము అసహజముగా నుండగలదని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి మదరాసు బహిరంగ సభలో స్పష్టము చేసినారు.

మన ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి స్పష్టము చేసినట్లు ఒక వైపున ఉద్దేశ్య పూర్వకముగా, పాకిస్తాన్ యుద్ధ విరమణ రేఖను అతిక్రమించి కాల్పులు జరుపుచుండగా మరొక వంక మనము పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో సంప్రదింపులు చేయడానికి అంగీకరించడము యెంత మాత్రము సమంజసము కాదు, ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి వివరించినట్లు సంభాషణలకు, సంప్రదింపులకు, చర్చలకు మనము వ్యతిరేకము కాదు; అందుచేతనే అయూబ్ ఖాన్‌తో సమావేశాన్ని భారతదేశము వ్యతిరేకించడము లేదు. అయితే అయూబ్ ఖాన్‌తో సమావేశానికి అనువైన వాతావరణము నేడు లేదు; యీ వాతావరణాన్ని కల్పించవలసిన పూర్తి బాధ్యత పాకిస్తాన్ మీదనే ఉన్నది. రాజస్థాన్‌లోని బార్మర్ మొదలుకొని కాశ్మీరులోని కార్గిల్ వరకు పాకిస్తాన్ ప్రతిరోజు కాల్పులు జరుపడము కొనసాగించినంతవరకు మన ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి పాకిస్తాన్ అధ్యక్షునితో సమావేశము కావడము సాధ్యము కాదు.

ఒకవేళ సరియైన సమయము దొరికి సమావేశము జరగినప్పటికిని కాశ్మీరు సమస్య చర్చనీయాంశము కాజాలదని శ్రీ శాస్త్రి పునరుద్ఘాటించినారు. కాశ్మీరు రాష్ట్రము భారతదేశములో విడదీయరాని అంతర్భాగమనియు, యీ విషయములో జోక్యము చేసుకొనడానికి యే విదేశానికిగాని, యే అంతర్జాతీయ సంస్థకుగాని హక్కులేదని ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి ప్రపంచానికి మరొకసారి విశదము చేసినారు. ఈ విషయాన్ని అమెరికా, బ్రిటన్ తదితర దేశాలన్నీ గమనించడము మంచిది. బాంబ్ సెక్టరు నుండి పాకిస్తాన్ తన సైన్యాలను విరమించనంత వరకు లాహోరు, సియాల్‌కోట సెక్టర్ల నుండి మన సైన్యాలను విరమింపచేసే విషయాన్ని గురించి మనము ఆలోచించమని గూడా ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి మదరాసులో విశదీకరించినారు. ఇక మన ప్రధాన మంత్రితో సమావేశము కొరకు తగిన వాతావరణాన్ని కల్పించడానికి అవసరమైన చర్యలను తీసుకొనవలసినది పాకిస్తాన్ పాలకులే. ఈ సమావేశ ప్రతిపాదన భగ్నమయినచో అందుకు బాధ్యత గూడా పాకిస్తాన్‌దే.

## ప్రభుత్వానికి విజ్ఞాపల్లి వ్యవసాయ దార్ల విజ్ఞప్తి

నాగర్‌కర్నూల్, నవం 22

విజ్ఞాపల్లి గ్రామ వ్యవసాయదార్లు ఇలా ప్రభుత్వానికి విజ్ఞాపన చేశారు. ఈ సంవత్సరము మా గ్రామములో వర్షాలు లేనందువలన పంటలు పూర్తిగా దెబ్బతిని, ముఖ్యముగా వేరుశనగ, ఆర్కులు, వరైరు దుబ్బ తెగుళ్ళ, తగిలి పూర్తిగా నశించియున్నవి. అందువల్ల యీ సంవత్సరము మా జీవనోపాదిగడుపుకొనుట కష్టతరమైపోయున్నది.

ముఖ్యముగా మా పైనే ఉన్న తకావి బకాయాలు వసూలు చేయుటకు గ్రామాధికారులయిన పట్వారి, గిర్దావరి బకాయాలు విరుచాలా శ్రద్ధతముగా వసూలుచేయుచున్నారు కాబట్టి మా పైదయయుంచి మా పైన ఉన్న తకావి బకాయాలు మాఫ్ చేయించగలరని మనవి.

## వంశధారా ప్రాజెక్టు

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి కమిషన్‌చే పరిశీలన

హైదరాబాద్, నవంబర్ 22

కేంద్ర సేద్యపు నీటి విద్యుచ్ఛక్తి మంత్రి డా॥ కె. యల్. రావు ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ జి. లచ్చన్నకు వంశధారా ప్రాజెక్టు చాల ఉపయోగకరమైన పథకమని దీని విషయమై కేంద్ర సేద్యపునీటి విద్యుచ్ఛక్తి కమిషన్ జాగ్రత్తగా పరిశీలిస్తున్నారని తెలియజేశారు.

ఈ కమిషన్ తమ పరిశీలనను త్వరలోనేపూర్తిచేయగలగని కూడా ఆయన తెలియజేశారు.

## ప్రధాని యునైటెడ్ స్టేట్సు పర్యటన ఉద్దేశ్యం

ఈపర్యటన సుహృద్భావ పూర్వకమయినదని వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 22

తాము యునైటెడ్ స్టేట్సుకు సుహృద్భావ పూర్వకంగా వెళ్ళనున్నట్లు ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి నేడు లోకసభలో ప్రకటించారు.

తాము ఎప్పుడు యునైటెడ్ స్టేట్సు వెళ్ళేది ఇంకా నిర్ణయించుకోలేదని అయితే తాము ఇంత త్వరలో వెళ్ళబోవడము లేదన్నారు.

ఏదయినా ప్రత్యేక విషయాన్ని తాము చర్చించుటకు యునైటెడ్ స్టేట్స్ వెళ్ళడములేదని కాశ్మీర్ సమస్యపై భారత ప్రభుత్వవిధానాన్ని తాము యునైటెడు స్టేట్సు పాలకులకు వివరింప గలమని అన్నారు ప్రధాని. భారత దేశానికి యునైటెడు స్టేట్సు ఇచ్చే ఆర్థికసహాయం గూర్చి గూడా పార్లమెంటు రావచ్చని తాము ఈవిషయము ప్రత్యేకంగా చర్చించడానికి మాత్రం వెళ్ళడంలేదని ప్రధాని వివరించారు.

## కార్మికుల సమస్యలు ఇబ్బందులు

కేంద్ర కార్మిక మంత్రాంగ సంప్రదింపుల సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, నవంబరు 22

అత్యవసర పరిస్థితి కాలంలో, కార్మికుల సమస్యలనూ, యిబ్బందులనూ పరిశీలించి, వాటికి తగు పరిష్కారం సూచించేందుకూ, అధికధరలూ, నిరుద్యోగతను గురించి, తగినంతగా పరపతి సౌకర్యాలు లేకపోవడంవల్లా, ముడి పదార్థం సరఫరా సరిగాలేకపోవడంవల్లా, పరిశ్రమలు ఎదుర్కొనవలసి వస్తూన్న యిబ్బందులను గురించీ, పరిశీలనలు జరిపేందుకూ భారతకార్మిక మహాసభ 28వ సమావేశం తీర్మానాన్ని సారం అంతర్ మంత్రిత్వశాఖా సంఘం నియమించబడుతోందని కేంద్రకార్మిక ఉపాధికల్పన మంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంటు సభ్యులయిష్టాగోష్ఠిసంప్రదింపుల సంఘం సమావేశంలో కేంద్ర మంత్రి, శ్రీ డి. సంజీవయ్య తెలియచేశారు.

ఈ సంఘానికి కేంద్ర కార్మిక ఉపాధికల్పన మంత్రిత్వశాఖ కార్యదర్శి అధ్యక్షులుగా వుంటారు. కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ, రవాణా మంత్రిత్వశాఖ, ఉక్కు గనుల మంత్రిత్వశాఖ, రక్షణ మంత్రిత్వశాఖ పరిశ్రమలూ, సరఫరా మంత్రిత్వశాఖ, పెట్రోలియం, రసాయనికాల మంత్రిత్వశాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖ, ప్రణాళికా సంఘం-నీటి ప్రతినిధులు యీ సంఘంలో సభ్యులు.

కేంద్ర స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ, స్థాయీ త్రైపాక్షిక సంఘాలను ఏర్పాటుచేసే విషయము పరిశీలనలో వుందని కూడా శ్రీ సంజీవయ్య వెల్లడించారు.

## సిక్కింలోకి చైనా సైనికుల ప్రవేశం, ఉపసంహరణలు

తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ దళం కాల్పులు, మరికొన్ని యుద్ధ విరమణ ఉల్లంఘనలు

న్యూఢిల్లీ, నవం 22

నలభయిమంది చైనా సైనికులు నిన్న ఉత్తర సిక్కిలో గాయాంఘానా సరస్సు సమీపాన శాంగాలా గుండా సిక్కింలోకి చొచ్చుకువచ్చి 2 న్నర మైళ్లు లోపలిదాకా ప్రవేశించారు. భారత గస్తీదళం ఒకటి నిరసిస్తూ పరిశీలనకు అ ప్రాంతానికి పంపబడి 500 గజాల దూరంనుండి చైనా సైనికుల వ్యవహారాన్ని పరిశీలించింది. భారత గస్తీ దళాన్ని చూసి చైనా సైనికులు తిరిగి టిబెట్‌లోకి ఉపసంహరించుకున్నారు.

సిక్కింలోకి ఉదయం 10 గంటలకు ప్రవేశించిన చైనా సైనికులు సాయంత్రము 6 గంటలకు ఉపసంహరించుకున్నారు.

ఈ దురాక్రమణ సంఘటనపయి భారత ప్రభుత్వము నిరసన పత్రము పంపింది.

### తూర్పు పాకిస్తాన్ కాల్పులు

తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ దళం వారు నదియా జిల్లాలోని సరిహద్దు గస్తీ పోకిగెడపై గత మూడు దినాలుగా కాల్పులు సాగిస్తున్నట్లు నేడు కలకత్తాకు వర్తమానం అందింది. 24 పరగణాల జిల్లాలోని లోయిరాపై కూడా కాల్పులు సాగించబడుతున్నాయట.

పాకిస్తానీ విమానాలు అక్టోబర్ 20 నుండి 26 లోగా 11 సార్లు భారత వాయుపరిధిని ఉల్లంఘించిన సంఘటనలు పేర్కొని భారత ప్రభుత్వము పాకిస్తాన్‌కు కూడా హెచ్చరిక పత్రం పంపింది.

సియాల్‌కోట రంగంలో ఒక పాకిస్తానీ విమానం కూల్చివేయబడింది. లాహోర్, రాజస్థాన్ రంగాల్లోకూడ పాకిస్తానీ కాల్పులు 19, 20 తేదీలలో సంభవిస్తూనే ఉన్నట్లు తెలిపింది.

## పింప్రీలో కర్మాగారంలో మరో యంత్రంచే ఉత్పత్తి ప్రారంభం

పూనా, నవంబర్ 22

ఇక్కడికి సమీపంలో గల పింప్రీలోని హిందుస్తాన్ యాంటిబయెటిక్సులో స్ట్రెప్టామైసిన్ ఉత్పత్తిని రెండింతలు చేయడానికి ఉద్దేశించిన కొత్త యంత్రానికి కేంద్ర పెట్రోలియం కెమికల్సుమంత్రి ప్రొఫెసరు హుమాయూన్ కబీర్ ప్రారంభోత్సవము చేశారు. రు. 60 లక్షల ఖరీదు చేసే ఈ యంత్రాన్ని ఈ కంపెనివారే గత పదిసంవత్సరాలలో తయారు చేశారు.

## అంతరు కళాశాల నాటకోత్సవ పోటీలు

హైదరాబాదు, నవం 22

హైదరాబాద్ రోటరీక్లబ్ అధ్వర్యాన అంతర్ కళాశాలల నాటకోత్సవ పోటీలు రోటరి యన్ రెవరెండ్ చి. హెచ్ ల్యూక్ ఈనెల 24తేదీసాయంకాలం 6-45 గంటలకు రిడ్డిహోటల్ నందు జరిపిస్తారు.

## మహబూబునగరం జిల్లాలో పరిపంటనష్టం

గ్రామాలలో పశువులమేత లభించక రైతుల ఇబ్బంది

(మా. వి.)

మహబూబ్‌నగర్, నవం 22

ఈసంవత్సరము మహబూబునగరం జిల్లాలో వర్షాభావం ఏర్పడుటవల్ల ఆయా కాలూకాలలో పునాసపైర్లు పంటలు చాలావరకు నష్టమైనందున కొన్ని కాలూకాలలో పశువులకు మేత లభించక రైతులు ఇబ్బంది పడుచున్నారని తెలిసినది. మహబూబునగరము కాలూకాలో కొన్ని గ్రామములందు చెరువుల వెనుక కుంటల వెనుక సాగుబడి అయిన వరిచేలు నీటి కొరతవల్ల ఎండిపోయినవి. మహబూబునగరము స్థానికములోగల పెద్దచెరువులో తగినన్ని నీళ్ళురాక వచ్చిన నీటికి సాగుబడి అయిన వరిపైర్లు నీటి కొరతవల్ల పూర్తిగా ఎండిపోయినవి. తహసీల్ కార్యాలయానికి గ్రామాలనుండి వరిపంట నష్టమైనందున రెవిన్యూ పన్ను ఇవ్వజాలమని దరఖాస్తులువచ్చుచున్నట్లు తెలిసినది. ఈపైర్ల నష్టము ప్రతికాలూకాలో పున్నట్టు తహసీల్ కార్యాలయాలకు తలఫ్ మాల్ దరఖాస్తులు వచ్చుచున్నట్లు ఆయా కాలూకా ప్రజలనుండి తెలియుచున్నది. ఈజిల్లాలో వర్షాకాలము ప్రారంభములోను అంతములోను రెండు పర్యాయములు మాత్రము భారీ వర్షాలుకురిసినవి. ఈవర్షాలకు రైతులు ఆశించిన వరిపైర్లు వర్తమానములో నీటి కొరతవల్ల పూర్తిగా నష్టమైనవి. దాదాపు అన్ని కాలూకాలలోని వరి పంట మేలుకకముల సంఖ్యలో ఉండవచ్చునని రైతులు భావించుచున్నారు. గ్రామాలలో బియ్యము లభించక ప్రజలు కొందరు రొట్టెలుతిని అంబలి కాగుచున్నారని తెలిసినది జిల్లా మొత్తములో పంటల నష్టముగూర్చి రైతులు సాధారణ ప్రజలు ఆందోళన పడుచున్నారు.

## ప్రతి తాలూకాలో మున్సిఫ్‌కోర్టు

ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, నవం 22

రాష్ట్రంలోని ప్రతి తాలూకాలో మున్సిఫ్‌కోర్టును ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిందని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయములో ఒక ప్రశ్నకు వ్రాతమూలకముగా సమాధానమిస్తూ శ్రీ పి.వి. నరసింహారావు తెలిపారు.

ఈకార్యక్రమం దశలవారీగాఅమలు జరుపబడుతుంది. ప్రస్తుతానికి అనంతపురం, కడప చిత్తూరు, తూర్పుగోదావరి, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాల్లో ఈ కోర్టులు ఏర్పరచబడతాయి.

## స్వతంత్రపార్టీ అసెంబ్లీ మండలి సభ్యుల సమావేశం

హైదరాబాద్, నవం 22

స్వతంత్ర పార్టీ శాసనసభ మరియు మండలి సభ్యులు మొన్నటి దినం తమ నాయకుడయిన శ్రీ జి లచ్చన్న అధ్యక్షతన సమావేశమై జాతీయ రక్షణకు ప్రజలందరువారికి సాయశక్తులా కృషి చెయ్యాలని ఎన్ని త్యాగాలనయినను చేయుటకు సంసిద్ధులుగా ఉండాలని ప్రజలనుద్దేశించి ప్రబోధించారు.

అఖిలభారత స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్య యన్.జి. రంగాకు 65 సంవత్సరాలు నిండిన సందర్భాన అతనికి ఈ సమావేశం వారు అభినందనలు పంపారు.

అధిక భూమిపన్ను సవరణ చట్టము విషయమై హైకోర్టు వారిచ్చిన తీర్మానముపై సుప్రీం కోర్టుకు అప్పీలుచేయరాదని వీరు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమావేశం జాతీయరక్షణలో ప్రాణాలర్పించిన మన జవాన్లకు, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా అతని సతీమణికి తోహార్పరిచారు.

## ఆహారం విషయమై 20మందికి ప్రమాదస్థితి

మదురై, నవం 22

ఇక్కడికి సమీపంలో గల ఉసిలంపతి బాలికల హాస్టల్‌లో ఉండే విద్యార్థినులలో దాదాపు 20 మంది విషమయమైన ఆహారాన్ని భుజించడం వల్ల ప్రమాదస్థితిలో ఉన్నారు. ఈ బాలికలు చపాతీలు తిన్నతర్వాత వాంతులు కావడం మొదలైంది. ఈ సమాచారం అందగానే ఎర్)డిన్ అస్పత్రి డాక్టర్లు నర్సులు చికిత్స చేయడానికి వెళ్ళారు మొత్తం 110 మందికి చికిత్సను ప్రారంభించారు వీరిలో 90 మంది తొలి చికిత్స తర్వాత డిస్‌చార్జి చేశారు. 19 లేక 20 మంది స్థితి ఆందోళనకరంగా ఉన్నది.

## డెల్టా భూములలో వాణిజ్య పంట

పండించిన అవసవు పన్ను విధింపు

హైదరాబాద్, నవం 22

పాలక్కల్లో ప్రమించు సహకార సంఘాలకు గుత్తకివ్వబడిన డెల్టా భూముల్లో వారు వాణిజ్య పంటలు పండించుచున్నందున వాటిపై ప్రభుత్వము అదనపు పన్ను విధిస్తున్నది

శాసన సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రెవెన్యూ మంత్రి శ్రీ యన్, రామచంద్రారెడ్డి ఈ సహకార సంఘాల వారు వాణిజ్య పంటలను పండించుటను నిరుత్సాహపరచి ఆహార ధాన్యాలు పండించుటకు పురికొల్పుటకు ఈ విధంగా వాటిపై అదనపు పన్ను విధించడమైందని అన్నారు.

తదుపరి ప్రశ్నలకు సమాధానమిస్తూ అధికాహారోత్పత్తి దృష్ట్యా ప్రభుత్వ మీ దర్యతీసికోవలసి వచ్చిందని, ఇదే విధంగా సారవంతమైన డెల్టా భూముల్లో ఇతరులు కూడా వాణిజ్య పంటలు పండించిన వారికి కూడా ఈ అదనపు పన్ను అమలు పరిచునట్లు చేయబడునని, ఈ విషయంలో రెవెన్యూ బోర్డు వారు కూడా దీనికి మోదించారని మంత్రి తెలియజేశారు.

## ప్రాంతీయ భాషల అభివృద్ధి సలహాసంఘం

న్యూఢిల్లీ, నవం 22

దేశంలోని ప్రాంతీయభాషల అభివృద్ధి విషయమయి వివిధ అంశాలపై సలహాలిచ్చుటకు కేంద్ర ప్రభుత్వము ఒక సలహాసంఘాన్ని ఏర్పాటు చేయదలచింది.

హిందీ, సంస్కృత భాషలకుఇంతకు పూర్వమే రెండు సలహా సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి కాన ప్రాంతీయ భాషాల అభివృద్ధికయి ఇప్పుడు ఏర్పాటుచేయనున్న సలహాసంఘానికి ఈరెండు భాషలతో నిమిత్తంలేదు.

కేంద్ర సంస్కృతభాషా బోర్డు ఈ భాషాభివృద్ధి విషయమయి ప్రభుత్వానికి సలహాలిచ్చును హిందీభాషా సమితి వారు హిందీభాషాభివృద్ధి ఈ భాషా ప్రచారవిషయమయి సలహాలు అదేశాలిస్తుంది.

## బ్యాంకులలో కుదవ యుంచబడిన ధాన్యము

ప్రస్తుతం ప్రభుత్వము స్వాధీన పరచుకొనబోదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ నవం 22

రాజ్యసభలో ఆహార శాఖా మంత్రి తరపున మాట్లాడుతూ అర్థిక మంత్రి శ్రీ టి. కృష్ణమాచారి కేంద్రానికి కాని రాష్ట్ర ప్రభుత్వాలకు కాని బ్యాంకులలో తాకట్టు పెట్టియున్న ఆహార ధాన్యాల స్వాధీనపరచుకోవాలన్న అభిప్రాయంలేదని అన్నారు.

కాని అవసరమొచ్చినప్పుడు ఈ విషయాన్ని గురించి ఆలోచింపబడునని శ్రీ బి. యన్. కార్లబాబు అర్థిక మంత్రి తెలిపారు.

అంతకు పూర్వము ఆహార శాఖ డిప్యూటి మంత్రి శ్రీ డి. ఆర్. చవన్ ఉత్పత్తిదారులకు, మిల్లు యజమానులకు, వర్తకులకు, లెవీ పద్ధతి అన్యాయింపతేయ, ప్రభుత్వపు ధాన్య సేకరణ కార్యక్రమ దృష్ట్యా ఆలోచిస్తున్నారని సభలో వెల్లడి చేశారు.

ఉత్పత్తిదారుల విషయంలో లెవీ పద్ధతి ఎక్కడ కింతని నిర్ణయించబడునని అయన అన్నారు.

## అపురూప కుడ్యచిత్రాల సేకరణ

లెనిన్‌గ్రాడ్, నవం 22

(టాస్) సోవియట్ మధ్య ఆసియాలో పది సంవత్సరాలపాటు విస్తృత పర్యటనను జరిపిన లెనిన్‌గ్రాడ్ ఉపాధ్యాయుడు ఇగార్ రొదిహోవ్ తన యింటి గోడల నన్నింటినీ అపురూప కుడ్యచిత్రాలతో అలంకరించి వుంచాడు. 14వ, 15వ శతాబ్దాలలోని ప్రముఖ చిత్రకళాకులు చిత్రించిన కుడ్య చిత్రాల నామూనాలు యిరాన్ సమర్కండ్, బాఖారా, ఖారెజెమ్‌లలోని అపురూప కుడ్య చిత్రాల ఛాయా చిత్రాలు గూడా యీ సంచయంలో వున్నాయి. తెలుపు, నలుపులోతీయబడివున్న యీ ఛాయా చిత్రాల కింద, అసలు చిత్రాలలో ఉపయోగించిన రంగులవివరాలు మొదలైనవి యివ్వబడ్డాయి.

సోవియట్ ఆసియా సంతలలో కొన్న పాత్రలు కూడా అనేకం అయనవద్ద వున్నాయి.

## నిక్కిందాబాదు జాతీయ విద్యార్థిదళ సప్తాహం ముగింపు

హైదరాబాద్, నవంబరు 22

జాతీయ విద్యార్థిదళం (ఎన్.సి.సి.) వారు నిన్నటి ఉదయం నిక్కిందాబాదు పెరేడ్ గ్రౌండ్సులో సమావేశం అయినప్పుడు రాష్ట్రమంతటినుండి వచ్చిన నావిక, వైమానిక సైన్యవిభాగాలకు సంబంధించిన దాదాపు 1000 మంది అందుపాల్గొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ కె.బ్రహ్మానందరెడ్డి వందన స్వీకారము చేశారు.

నిన్నటి సమావేశంతో వారము రోజులుగా నిక్కిందాబాద్‌లో ఏర్పాటు చేయబడిన శిక్షణ శిబిరము సమాప్తి అయింది.

ఈ సమావేశము మేజర్ అనంతరావు ఆధ్వర్యాన జరిగింది. పెరేడ్ ముగిసిన తరువాత పి యింట్ యాన్ కాన్వెంటు, జేగంపేట పబ్లిక్ పాఠశాల బాలురు ఒక ప్రదర్శన సమర్పించారు.

ఒక బట్టు నావిక విభాగ కేడెట్‌లు నడిసముద్రంమీద ఉన్న ఒక ఓడలోని వారికి జాడాలతో సంజ్ఞలు చేసే వార్తలను తెలుపుపద్ధతిని ప్రదర్శించారు. జండాలమూలముగా వారు తెలియజేసినవార్త "జాతీయ విద్యార్థి దళ విన్యాసాలకు ముఖ్యమంత్రిని సగర్వంగాఆహ్వానిస్తున్నాము. దేవుడు ఆయనను ఆశీర్వదించుగాక. జైహింద్.

వీరు వివిధరకాల విమానమాదిరిగల నమూనాలను అగ్నిప్రమాదంనుండి రక్షించుట మొదలగు వాటిని ప్రదర్శించారు. ఉత్తర రేంజ్ వారు ఆక్రమించుకున్న కొంతభాగాన్ని దక్షిణదేశంవారు ఎడతెగని జాంబులవర్షం కురిపించి పదాతి సైన్యం ఆయుధదళకవాటాల సహాయంతో తిరంగాపోరాడి తిరిగి అక్రమాక్రాంతాన్ని స్వాధీన పరచుకొన్న ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకర్షించింది. దక్షిణ దేశంవారు ఆక్రమించుకొన్న భూభాగాన్ని తిరిగిస్వాధీనంచేసుకొనేసంఘర్షణలో ఇరువైపులా అనేకనష్టాలకు గురైనారు వైద్యశాఖవారు యుద్ధరంగాన్నించి క్షతగాత్రులను తొలగించడంలో ప్రశంసనీయమైన సేవచేశారు.

జాతీయ విద్యార్థి దళ కేంద్రం వద్ద అంతర్ విభాగ, అంతర్ వర్గ పోటీలలో పాల్గొని గెలుపొందిన బాలబాలికలకు శ్రీమతి రాధమమ్మ బ్రహ్మానంద రెడ్డి బహుమతులు పంచిపెట్టారు.

## బల్గేరియా-రష్యా వ్యాపార ఒప్పందం

సోఫియా, నవం 22

1966-70 సంవత్సరాలలో బల్గేరియా-రష్యాలమధ్య జరగబోయే వ్యాపారానికి సంబంధించిన ఒప్పందం మీద, 1966వ సంవత్సరపు వ్యాపార ఒప్పందంమీద అక్టోబర్ 1న సోఫియాలో సంతకాలు జరిగాయి. 1966-70 సంవత్సరాలలో వ్యాపారపు విలువ 7వేల మిలియన్లరూబుల్స్‌వుంటాయి. గత ఐదేళ్ళతో పోలిస్తే ఇది 70శాతం ఎక్కువన్న మాట.

సోవియట్ యూనియన్ బల్గేరియాకు 50,000కార్లను, 17,000 ట్రాక్టర్లను, 8800మెషిన్ టూల్సును 1050 తన్నకపు సాదనాలను 480 కెన్లను, రసాయనిక మరియు ఇతర పరిశ్రమలపరికరాలను ఎగుమతిచేస్తుంది. ఇదేకాలంలో బల్గేరియానుండి రస్యాకు 6 మిలియన్ టన్నుల తైల సంబంధ వస్తువులు, 21 మిలియన్ల బొగ్గు 2 మిలియన్ల ఉక్కు 2 మిలియన్ల ఘనపు మీటర్ల కలప, 1,60,000 టన్నుల పత్తి కాక రసాయనిక వస్తువులు మొదలయినవి ఎగుమతి అవుతాయి.

114000 టన్నుల సోడా, 1,50,000 టన్నుల పొగాకు, 4,10,000ల నిల్వచేసిన, కాకానండ్లు పదిలక్షలటన్నులకూరలు 5,45,000 టన్నుల బాదం, 1,50,000 టన్నుల బ్రైటిస్, ఇంకా 526 మిలియన్ రూబుల్స్ విలువగల వస్తువులను బల్గేరియా సరఫరా చేస్తుంది.

## వారణాసిలో మేయర్ల సమావేశం

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిణి అధ్వర్యం

న్యూఢిల్లీ, నవం 22

ఈనెల 26, 27వ తేదీలలో వారణాసిలో జరిగే నగర పాలక సంఘాధ్యక్షుల సమావేశానికి కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రిణి డా॥ సుశీలా నయ్యర్ అధ్యక్షత వహిస్తారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీ ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు. కుటుంబనియ

## బెల్జియన్ వ్యవసాయంపై ఐ. రా. స నిపుణుల అభిప్రాయం

సోఫియా, నవం 22

వ్యవసాయరంగంలో యంత్రాల వాడకం గురించి పరిశీలన జరిపే ఐక్య రాజ్యసమితిసంఘం శాలూకు నిపుణులు ఇటీవల బెల్జియా సందర్శించారు. వారు బెల్జియాలో ఎన్నో సంస్థలను వ్యవసాయక్షేత్రాలను సందర్శించి, బెల్జియన్ వ్యవసాయరంగంలో యంత్రాలవాడకంపై తమ అభిప్రాయం వెలిబుచ్చారు.

ఫ్రాన్స్‌లోని "నేషనల్ సెంటర్ ఆఫ్ రిసర్చ్ అండ్ ఎక్స్‌పెరిమెంటేషన్-అగ్రికల్చరల్ మెకనైజేషన్" అన్న సంస్థ డైరెక్టరయిన ప్రొఫెసర్ పియర్ డెలిన్‌జాక్ ఇట్లా అన్నారు. "గత ఇరవై ఏళ్ళలో బెల్జియా బహ్మాండమయిన అభివృద్ధిని సాధించినది."

బెల్జియాకు తాను రావడం ఇదే మొదటిసారి-అంటూ అమెరికాకు చెందిన జి. బౌన్ ఇట్లా అన్నారు. "ఇక్కడి వ్యవసాయిక ఉత్పత్తి గురించి మాత్రమే కాదు. బెల్జియన్ రైతుల మనస్తత్వాన్ని జీవనవిధానాన్ని కూడా తెలుసుకున్నాను. సహకార సంఘపు రైతుల ఇళ్ళకు వెళ్ళాను. ఆ ఇళ్ళు శుభ్రంగా, ముచ్చటగా అలంకరించబడి వున్నాయి. మీరు పండ్లతోటలనూ. ద్రాక్ష తోటలనూ "గ్రీన్ హవుస్" పద్ధతిని విస్తృతం చేయడం మీ ఆర్థిక సౌష్ఠవానికి ఇంకా అవసరం, పశుపోషణలో ముఖ్యంగా దూడలకు తిండి పెట్టడంలో మీరు అనుసరిస్తున్న యాంత్రిక విధానాలు భాల మేలైనవి. ఈ విషయములో మీనుండి మా అమెరికనులు నేర్చుకొనవలసినది చాలా వున్నది.


సెంట్రల్ రైల్వే

వేలం అమ్మకం ప్రకటన

భారాధ్యక్షులు తరపున, సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ సూచనల ప్రకారం.

కాచిగూడ రైల్వే స్టేషన్‌లో బాగన్‌లోడ్స్‌లో వున్నట్టి అదనము సంబంధించినట్టి గుడ్స్‌షెడ్ స్టేషన్‌లో ప్రకటించిన జాబితా ప్రకారం 8-12-65 బుధవారం ఉ॥ 10-0 గం॥ కాచిగూడ గుడ్స్‌ఆఫీసులో బహిరంగ వేలంద్వారా అమ్మబడును.

పైన పేర్కొన్న వేలం ఇండియన్ రైల్వేల చట్టం 55, 58 సెక్షన్ల ప్రకారం జరుపబడును. వేలమునకుగల వస్తువుల నాణ్యత, పరిమాణం సరైనవని నిరూపించుటకు అధికారులు బాధ్యత వహించరు. మరియు వేలమునకుగల వస్తువుల నిలిపివేయుటకు హక్కుగలదు. అమ్మకమునకుగల వస్తువులు వేలమునకు రెండు రోజులు ముందుగా ఉ॥ 11-0 నుండి 1-0 గం॥ సా॥ 2-0 నుండి 5-0 గం॥ మధ్యన స్టేషన్‌లో తనిఖీ చేసుకోవచ్చును.

కె. మూసా అండ్ సన్స్

ప్రఖ్యాత లోన్ ఫైడ్, ప్రభుత్వ పబ్లిక్ & సెంట్రల్ రైల్వే అక్షనీర్స్

దివాన్ దేవిడి: హైదరాబాద్-(ఆం.ప్ర)

ఫోన్ నెం: 44111.

గ్రామ్స్: అక్షనీర్స్


## బ్రిటిష్‌వస్త్రాలపై మొగలాయ్ చక్రవర్తుల నాటి నమూనాలు

లండన్, నవం 22

మూడుశతాబ్దాలకిందట, మొగలాయి చక్రవర్తుల రోజులలో ఇండియాలో కళాకారులు చిత్రించిన బొమ్మలను వెస్టుకంట్రీలోని ఒక సంస్థ తయారుచేసిన వస్త్రాలపై చిత్రించినది. ఈవస్త్రాలమిద్దు యజమాని సర్ నికోలస్ కెర్, ఈవస్త్రాలనూ, ఫొటోగ్రాఫ్‌లనూ ఇప్పుడు లండన్‌లో ప్రదర్శించుతున్నారు ఫొటోగ్రాఫ్‌లు శ్రీ బెల్ అనే కెనడా దేశస్థుడు తీసినవి.

ఆగ్రా మసీదులోని బొమ్మఒకటి, ఢిల్లీ, ఎర్రకోటగోడలమీది బొమ్మ ఒకటి వీటిలో ఉన్నవి. మొత్తము నాలుగుబొమ్మలను - ఈ వస్త్రాలపై ముద్రణకు ఉపయోగించారు.

....

### భారతీసమితి వార్షికోత్సవము

గుడివాడ, నవం 22

పామర్రు భారతీసమితి 20వ వార్షికోత్సవము ఇటీవల గుడివాడలో శ్రీ ఓరుగంటి సుబ్బారావుగారి భవనంలో జరిగింది. శ్రీ వేదమురామ ప్రభువుగారు సభకధ్యక్షత వహించారు. అధ్యక్షులు. భారతీసమితి నిరంతరాయంగా ఇరవైకాలం పనిచేయడానికి సమితికార్యదర్శి శ్రీ కోగంటి దుర్గామల్లిఖార్జునరావుగారే కారణమన్నారు.

శ్రీ మల్లాది రామకృష్ణ శాస్త్రిగారును సరిహద్దుసమరములో భారత వీరులును దివంగతులయినందుకు సంతాప తీర్మానమును గావించారు శ్రీ కోడూరి శ్రీరాములుగారు ప్రసంగపద్యములను చదివారు. శ్రీయుతులు సుంకర శివరామయ్య, మలి రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, వేముల సత్యనారాయణగార్లు భారతీసమితి చేయుచున్న కృషిని ప్రశంసించారు. రాబోవుసంవత్సరమున కెన్నికలు జరిగెను.

శ్రీ శ్రీరాంవీర బహ్మకవిగారు గౌరవాధ్యక్షులుగ శ్రీ జాస్తి వెంకట నరసయ్యగారు అధ్యక్షులుగా, శ్రీ చిరావూరి బాగభూషణాచార్యులుగారు ఉపాధ్యక్షులుగా, శ్రీ కోగంటి దుర్గమల్లిఖార్జునరావుగారు ప్రధాన కార్యదర్శిగమరియుకోశాధ్యక్షులుగా శ్రీకోడూరి శ్రీరాములుగారు సహాయ కార్యదర్శిగా శ్రీయుతులు కొత్త భావయ్యచౌదరి వాకాటి పించలరెడ్డి షేక్ అలి, చలపాని లక్ష్మీనారాయణ వర్మ పసుగు తమ్మిరాజుగార్లు సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

....

### సుప్రీంకోర్టు జడ్జి సత్యనారాయణ రాజుకు సన్మానం

న్యూఢిల్లీ, నవం 22

ఇక్కడి ఆంధ్రసంఘం సుప్రీంకోర్టు జడ్జి పి. సత్యనారాయణరాజు సన్మాన సభను ఏర్పాటుచేసింది. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తిగా ఉండి పిదప సుప్రీంకోర్టు జడ్జిగనియమితులయినారు. ఈసన్మాన సమావేశానికి కేంద్ర ఉక్కుగనుల మంత్రి ఎన్. సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి సుప్రీంకోర్టు జడ్జి కోకా సుబ్బారావు ఆంధ్ర ఎం. పి. లు హాజరయినారు.

## కరీంనగర్ బాలల దినోత్సవం

కరీంనగర్, నవం 22

కీ॥ శే॥ నెహ్రూ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ బాలబాలికల సంక్షేమసభలో బాలల దినోత్సవాన్ని శ్రీమతి నిర్మలారావు ప్రారంభించారు. శ్రీమతిసుభాభార్గవ పిల్లలకు ఫలాలు పంచిపెట్టారు. కుమారి వై. లక్ష్మి బి. ఏ. (సూపరింటెండెంటు చిల్డ్రెన్స్ హోమ్) నివేదికను చదివి సంక్షేమసభ ఉద్దేశ్య ఆశయాలను వివరిస్తూ వాటిని జయప్రదం చేయుటకు ఎదురయ్యే సమస్యలను పరికుల దృష్టికి తెచ్చారు. సమాజ సేవకులందరు శ్రద్ధతో ముందుకువచ్చి స్త్రీ జనాభ్యుదయానికి, బాలుర అభివృద్ధి కార్యక్రమాలపాలకు తమ పూర్తి సహకారాన్ని అందజేయాలని ఆమోదించారు.

కరీంనగర్ రోటరీ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు రెళ్ళయిగగాల గుడ్డగల (బ్లూ. వైట్) యాంఫామ్ దుస్తులను పిల్లలకు బహూకరించి తమ ఉదార స్వభావాన్ని వ్యక్తపర్చారు.

ఈ సందర్భంలో ఆ హోమ్ పిల్లలకై ఒక గ్రంథాలయం ఏర్పర్చి ఇచ్చింది. అందు నిమిత్తం అధికారిణి కుమారి వై. లక్ష్మి పిలుపునందుకొని పట్టణ ప్రముఖులు, లేడీస్ క్లబ్ సభ్యులు దాదాపు రెండు వందల పాత బాల సాహిత్యం పత్రికలు బహూకరించారు. గ్రంథాలయాన్ని శ్రీమతి నిర్మలారావు ప్రారంభించారు. కుమారి వై. లక్ష్మి అందరు ఆదరంగా పేద పిల్లలపై కనబర్చిన శ్రద్ధాసక్తులకు ఉచిత రూపంలో ధన్యవాదాలర్పించారు.

---

### రేగడ ఘనపూరులో శ్రమదానము

చేవెళ్ళ, నవం 22

రేగడ ఘనపూర్‌లో ఈనెల 14న బాలలదినోత్సవ సందర్భముగా ప్రజా సౌకర్యమునకును, రహదారి సౌకర్యమునకును ఆటంకముగా నున్న ఒక వందగజముల రోడ్డును 1. శ్రీ యం. అనంతరెడ్డి ప్ర. ఉ. 2. శ్రీ కె. రామ్ పుల్లయ్య. 3. శ్రీ టి. విష్ణుచిత్తం, 4. శ్రీ కె. రాచప్పగారలు, మరియు 45 మంది విద్యార్థులు, యువజనసంఘ అధ్యక్షులు శ్రీ టి. చంద్రశేఖర్ రెడ్డి, తదితర సభ్యులు కలిసి మొరుమువేసి బాగుచేసినారు. ఈ కార్యక్రమము నందు, అందరు నెహ్రూగారి స్మృతి చిహ్నముగా సంఘీభావముతో పాల్గొని జయప్రదము చేసినారు.

శ్రమదానానంతరము పాఠశాల సభాభవనమందు శ్రీ యం. అనంతరెడ్డి ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన సభ జరిపినారు. ఆ సభయందు శ్రీ టి విష్ణుచిత్తం, శ్రీ కె. రాంపుల్లయ్య, శ్రీ కె. రాచప్ప మరియు శ్రీ టి. చంద్రశేఖర రెడ్డిగార్లు ప్రసంగించిరి. నెహ్రూగారి జీవితవిశేషములనుడివిరి.

---

### లేమూరులో బహిరంగ సభ

లేమూరు, నవం 22

తేది 26-11-65 శుక్రవారము రోజున పగలు గం. 2 నుండి 5 గంటల వరకు లేమూరు గ్రామము కాలూకా ఇబ్రాహింపటన్ జిల్లా, హైదరాబాదులో ఒక బహిరంగసభ వ్యవసాయ కార్మికుల సంఘమై పునఃజరుపబడును. శ్రీయుత యం. సాగప్ప వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు ఈ సభకు అధ్యక్షత వహిస్తారు. ఈసభకు ప్రారంభోత్సవము శ్రీయుత మామిడి భోజిరెడ్డి చైర్మన్ జిల్లాపరిషత్తు ప్రారంభోత్సవం చేయగలరు.

ఎ. ఇ. రభక యునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌కు చెందినవారు ఈ సభలో పాల్గొంటున్నారు.

ఎస్. ఎ. మూసవి కేంద్ర వర్కర్స్ యూనియన్ రిజిస్ట్రార్ డైరెక్టర్ జి సంజీవరెడ్డి ఎం.ఎల్.ఏ. ఎం. ఏ. రషీద్ ఎం.ఎల్.ఏ. మాడిక్యరెడ్డి సర్పంచ్ మైలార్ దేవుపల్లి, అనంతరెడ్డి కాలూకా సమితి అధ్యక్షులు ఇబ్రాహింపటన్, కాశింగయ్య సర్పంచ్ పెద్దకొంగర గారలు ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

ఈ సభకు ముందు రెండు గంటలకు ఒకరోజు పాఠశాల కార్మికుల విద్యాకేంద్రం ఆఫీసర్ శ్రీయుత పి.వి.ఎస్. రాయుడు పాఠము చెప్పగలరు.

---

### కేశవగిరిలో నెహ్రూ జయంతి

కేశవగిరి, నవం 22

కేశవగిరిలో కె. వై. యం. ఏ. ఆధ్వర్యాన శ్రీపండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవము అతివైభవముగా జరుపబడినది.

ఒక మహత్తరవ్యక్తి, తన జీవిత మంతా భారత దేశానికి ధారపోసి-సత్యశ్యామల సుందర నందనవనముగా మార్చిన- ధైర్యవంతుడు, సత్యసుందరుడు. అంతేగాక తన జీవితములో విమర్శ, చిరాకు, విరామము అంటే ఎరుగక అందరిని తన వారిగా ప్రేమించిన పుత్రమ గుణవంతుడు, సహృదయుడు అని ఈ సమావేశంలో ప్రసంగించారు.

## శాసనమండలి పట్టభద్ర నియోజక వర్గం

హైదరాబాద్, నవం 22

శాసన మండలి పట్టభద్ర నియోజక వర్గ ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది శ్రీ బి. పాపయ్య పోటీ చేయదలచారు.

శ్రీ పాపయ్య సామాజిక విద్యారంగాలలో సేవచేశారు. పాఠశాలలో కళాశాలను స్థాపించుటలో ఇతనికృషి ఎల్లరికూ విదితమే.

ఎన్నికలు 1966 సంవత్సరం జూన్ నెలలో జరుగనున్నాయి.

ఈ నియోజక వర్గానికి పోటీ చేయు ఇతర అభ్యర్థులు:-శ్రీయుతులు కె వెంకటరామయ్య, పాంచజన్యం, నారాయణరావు, శ్రీమతి పి సన్న కుమారి (న్యాయవాదులు). డాక్టరు కృష్ణారావు (వైద్యవృత్తి).

### ఆంధ్ర ప్రదేశ్ నాయీబ్రాహ్మణ సంఘం

హైదరాబాద్, నవం 22

ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సభ అష్టలక్ష్మీ బాలయోక్క వార్షికోత్సవము 16-11-65 రోజునధియ సాఫికల్ హనుమాన్ చేడీలో శ్రీ వెంకటేశ్వర్‌రావు కౌన్సిలర్ అధ్యక్షతన జరిగెను. శ్రీ యం. జానకిరాం కేంద్ర సభాధ్యక్షులు ప్రారంభోత్సవము జరిపిరి. ప్రథమమున పాకిస్తాన్ దురాక్రమణను ఎదురించిన భారత వీరుల పరాక్రమమును కొనియాడిరి. ఇందులో వీరస్వర్గముపొందిన భారత వీరుల ఆత్మలకు శాంతికొరకు రెండు నిమిషములు మౌనము వహించిరి. తర్వాత సంవత్సరనివేదిక శ్రీ కె. జానకిరాం సెక్రెటరీ చదివిరి. బార్డుయొక్క అధ్యక్షులు శ్రీ పి. అంజయ్య సంఘము యొక్క ఆర్థిక సామాజికవిషయముల గురించి చర్చించిరి.

---

### నిజామాబాదు ధరల పెరుగుదల పట్టి

హైదరాబాద్, నవంబర్ 22

నిజామాబాద్‌లో జీవనవ్యయసూచి 1965 ఆగస్టులోఉండిన 812పాయింట్ల నుండి 1965 సెప్టెంబరుకు ఒక పాయింటు పెరిగి 813అయింది.

గత సంవత్సరం సెప్టెంబరు కంటె ఈ సంవత్సరం సెప్టెంబరు ఈ పట్టిలో 34 పాయింట్లు పెరిగి గత సంవత్సరములో 779 పాయింట్లు ఉండినది ఇప్పటికి 813 పాయింట్లు అయినది. వంటచెరకు దీపములకు సంబంధించిన వర్గంక్రింద ఈ పట్టిలో 1965 ఆగస్టులో 296 ఉండినది సెప్టెంబర్‌కు 8 వందల పాయింట్లకు పెరిగింది. ఈ వాలుగుపాయింట్ల పెరుగుదల ముఖ్యముగా వంట చెరకు ధర పెరగడము వల్లనే అని తెలుస్తున్నది.

ఆహార పదార్థాలు, బట్టలు, ఇంటి అద్దె, తదితర చిల్లర వస్తువులు, మత్తు పదార్థాల, వర్గానికిచెందిన ధరలపట్టి పాయింట్లలో 1965 ఆగస్టుకు, సెప్టెంబరుకు భేదములేదు. ఆగస్టు, సెప్టెంబరునెలల్లో ఈ వస్తువుల ధరలపట్టి పాయింట్లు క్రమంగా 850, 215, 100, 276, 324 ఎదుగు తరుగులేక ఉన్నాయి.

---

### భారత సైన్సు కాంగ్రెసు సభలు

చండిగఢ్, నవంబరు 22

భారత సైన్సు కాంగ్రెసు 53వ సమావేశానికి పంజాబ్ విశ్వవిద్యాలయ ఆవరణలో 1966 జనవరి 3వ తేదీన రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవము చేస్తారు. ఈ సభలు 1966 జనవరి 9వ తేదీవరకు జరుగుతాయి. ఈ సభలకు 40 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు.

---

### భారత ఆర్కెస్ట్రా నిర్వాహకుడు జుబిన్ మెహతాకు డాక్టరేట్

మాంట్రియల్, నవం 22

ఇండియన్ ఆర్కెస్ట్రాల్ నిర్వాహకుడు జుబిన్ మెహతా (బొంబాయి) కు సర్ జార్జు విలియమ్స్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటును ఇచ్చింది. ఈతను కెక్కు సంవత్సరాలు మాంట్రియాల్ ఫిల్హార్మోనిక్ ఆర్కెస్ట్రాను నిర్వహించాడు.

---

## రక్షణనిధికి రు. 5 లక్షల సేకరణ

### ఫిలింకళాకారుల ప్రదర్శనల ద్వారా

న్యూఢిల్లీ, నవం 22

ఇక్కడి నేషనల్ స్టేడియంలో ప్రఖ్యాత ఫిలిం ఆర్టిస్టులు ప్లే బ్యాక్ సింగర్లు మ్యూజిక్ డైరెక్టర్ల బృందం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాన్ని వేలాది మంది తిలకించారు. ఈ సందర్భముగా జాతీయ రక్షణ నిధికి రు. 5 లక్షలు వసూలయినవి. ఈ కార్యక్రమాన్ని ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ రక్షణ మంత్రి చ్యవన్ తిలకించారు గూడా.

## బాదేపల్లిలో బాలల దినోత్సవం

బాదేపల్లి, నవం 22

మహబూబ్‌నగరంజిల్లా బాదేపల్లి హైస్కూల్ బాయ్స్ ప్రాథమికపాఠశాల ప్రాంగణము నుండి ఈనెల 14వ తేదీన బాలబాలికల ఊరేగింపు యూనిఫామ్ యుక్తముగా, బహ్మాండంగా "చాచా నెహ్రూ అమర్ హైనే" అనే నినాదాలతో జరుపబడింది.

బాలల ముఖ్యమంత్రి బదవ తరగతి విద్యార్థి బి. శివకుమార్ అధ్యక్షతన శ్రీ గోపాలరావుగారు హెడ్‌మాస్టర్ హైస్కూల్ పతాకము ఎగురవేసి నెహ్రూగారి బాల్య జీవిత విశేషాలను క్లుప్తముగా వివరించిరి తదనంతరము బాల బాలికలకు మిఠాయిలు పంచబడెను.

సాయంత్రం 3-30 నిమిషములకు మానవడిల్ ఆవంతరమే ఆటల పోటీలు బాలబాలికల ఉపన్యాసాలు జర్గాయి. కు॥ మంగళ 5వ తరగతి ఎ. విద్యార్థిని నెహ్రూగారిజీవితవిశేషాలనుచక్కగా వివరించి అందరి ప్రశంసలకు పాత్రురాలయింది. చి॥ 5వ తరగతి బి విద్యార్థి శరణ్ నెహ్రూ జన్మదినం పెద్దలకు పనులువంటిదని వారికి వారి బాధ్యతలను గుర్తుకుతెచ్చి సభా సదులను ఆశ్చర్యచకితులను గావించెను.

6-30 నిమిషములకు సాంస్కృతిక కార్యక్రమాలు శ్రీ కొత్త శేషులు ఎం.ఎల్.ఎ.గారి అధ్యక్షతన నృత్య, గీత, 'పిల్లల పండుగ' తదితర వాటికలు ప్రదర్శించిరి. శ్రీ గుండప్పగారు ఆనందంట్టి లేక వెంట నే 25 రూపాయల మిఠాయిలు పంపించి వంటిపెట్టెను. శ్రీ గుజ్జా విశ్వనాథం గారు చైర్మన్ ప్రాథమిక బాలలకు భవనము లేనిలోటును తీర్చగలనని వాగ్దానం చేసిరి.

---

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రయివర్ల కేంద్ర సంఘం

హైదరాబాదు, నవం 22

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కేంద్ర డ్రయివర్ల సంఘం ప్రారంభోత్సవము శ్రీ కె. నేనేటి విశ్వనాథం ఈనెల 14వ తేదీన జరిపారు.

హైదరాబాద్ వాన్ గెజిటెడ్ ఉద్యోగుల సెక్రటరేట్ విభాగపు అధ్యక్షుడు శ్రీ యం. హనుమంతరావు కూడా ఈ సమావేశంలో ప్రసంగించారు.

అన్ని జిల్లాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ కేంద్ర పేర్కొన్నవారు 1965-66 సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.:-

శ్రీ కె. రసూల్ అధ్యక్షుడు, శ్రీ వై. నరసింహారావు ఉపాధ్యక్షుడు, శ్రీ యస్. ఎ. హమీద్ కార్యదర్శి, శ్రీ రామకృష్ణ సంయుక్త కార్యదర్శి. శ్రీ దేవయ్య కోశాధికారి.

---

### చిత్తూరు కాంగ్రెస్ మహాసభలు

ఇండోర్, నవం 22

రాజస్థాన్‌లోని చిత్తూరులో ఈ తదవ జనవరి 18 నుండి 21 వరకు జరిగే కాంగ్రెస్ మహాసభలు చాలా ముక్తసరిగా జరుగుతాయని అన్ని రాష్ట్రాలనుండి పెద్ద పెట్టున కాంగ్రెస్ సేవాదళ వాలంటీర్ల పిలువడం, ప్రదర్శనలు ఏర్పాటు చేయడం లాంటివి ఉండవని ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి టి. మన్వన్ తెలిపారు.

---

### టిబెట్టులోని ప్రజల స్వేచ్ఛ హక్కులు

చైనా అనుసరిస్తున్న దారుణ విధానం

న్యూఢిల్లీ, నవంబరు 22

చైనా టిబెట్టులోని ప్రజల ప్రాథమిక మానవహక్కుల ఎడల, స్వేచ్ఛల యెడల అనుసరిస్తున్న విధానమునకు అందోళన కలిగిస్తున్నదని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడిచ్చట లోకసభలో వెల్లడిచేశారు.

ఐక్యరాజ్య సమితిలో చర్చింపబడుతున్న టిబెట్టు విషయములో భారత దేశం చైనాకు ఇవ్వవలసిన అడిగిన ప్రశ్న పరంపరకు జవాబిస్తూ శ్రీ స్వరణ్ సింగు ఈ విషయాన్ని వెల్లడి చేశారు.

ఐక్యరాజ్య సమితిలో టిబెట్టు దేశస్థుల ప్రాథమిక మానవహక్కులు, స్వేచ్ఛల విషయం నిర్దిష్టంగా చర్చకు వచ్చినప్పుడు వాటిని వారికి కలుగజెయ్యాలన్న విషయమై భారతదేశం పూర్తిమద్దతు నిస్తుందని విదేశాంగ మంత్రి సభలో వెల్లడిచేశారు.

---

### డరామ్‌తీరములో సముద్ర గర్భంలో బొగ్గుగని

లండన్, నవంబరు 22

ఈశాన్య ఇంగ్లండు డరామ్‌తీరములో సముద్రగర్భములో 55,00,00,000 టన్నుల బొగ్గుదొరికే గని వేసవిలోలో బోర్డు కనిపెట్టినది. ఈ బొగ్గునిలువరు. 8,888కోట్ల వరకూ ఉంటుందని అంచనా. డరామ్ తీరములో సముద్ర గర్భములో ఇప్పటికొన్నిగనులను కనిపెట్టినారు ఈ కొత్తగని సముద్రతీరం వెంట వెంట 25 మైళ్ళ పొడవున ఉన్నది. డరామ్‌తీరములో ఇట్టివి మొత్తము నాలుగుగనులున్నవి.




హైదరాబాద్-ఎ

బుధవారం నవంబర్ 24

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా 7-15 లలిత సంగీతం 7-30 గానసుధ 7-45 అంతోని మాధ్యూస్: వయొలిన్ 8-00 అం-వా, 8-15 సంకీర్తనం. 8-30 నేతి శ్రీరామశర్మ: వయొలిన్ 9-00 ప్రసార సమాప్తి.

11-45 ఉన్నత పాఠశాలలకు, (ఉర్దూ) 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము. (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 కన్నడ శ్రోతలకు 2-10 ఉ-వా, 2-20 అంతోని మాధ్యూస్: వయొలిన్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం 6-00 అం-వా, 6-05 పద్యపఠనము 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుశాంతం, 6-30 వ్యావసాయిక విషయాలు (విజయవాడ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 చిత్రసీమ 7-45 బాలచిత్రం-మనకర్తవ్యం ప్రసంగం డా॥ బి. రామకృష్ణరావు 8-00 రాతిమనిషి నాటిక రచన: అడివిన్ను 8-30 సుగం సంగీత: 8-50 పార్లమెంటులో నేడు, 8-55 వస్తుశాంతం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీ నుండి రిలే 9-50 అంతోని మాధ్యూస్: వయొలిన్ 10-00 నవరస్ 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ. (3355 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 గానసుధ 12-05 ప్రసార సమాప్తి.

12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 గానసుధ 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లంలో, 9-30 హైదరాబాదు ఎ వలె, 9-50 నేతి శ్రీరామశర్మ: వయొలిన్ 10-30 హైదరాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-30 సంగీత శిక్షణ, 7-45 బి. బి. కనకదుర్గ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, 12-15 వార్తలు-వాణ్యలు 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం (హైదరాబాదు నుండి రిలే), 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 హైదరాబాద్ వలె 6-00 అం-వా, 6-05 హైదరాబాద్ వలె 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుశాంతము, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె-వా, 7-15 విశేషాలు 7-30 మన పట్టణాలు ఎదుర్కొంటున్న సమస్యలు మురికివాడల పరిహరణ ప్రసంగం డా॥ కంఠంమెట్టు విష్ణువర్ధనరావు 7-40 ఈ నెల పాట 7-45 వాద్య బృందం 8-00 నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 8-30 విశ్వవిద్యాలయాలకు 8-50 విరామ సంగీతం 8-55 వస్తుశాంతం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లములో, 9-25 విరామ సంగీతము, 9-30 ఢిల్లీ నుండి రిలే), 9-50 లలిత సంగీతం బి. బి. సుబ్బులక్ష్మి 10-00 బి. బి. కనకదుర్గ 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

పాకిస్తానులో భారతీయ నిర్బంధితులు

న్యూఢిల్లీ, నవం 22

8018 మంది భారతీయులు తమ నిర్బంధములో ఉన్నటుల పాకిస్తాన్ భారత ప్రభుత్వానికి తెలిపినదని నేడు లోకసభలో సమాచార మివ్వబడినది.




ఆటలు: 2-00, 6-00, 9-45.

మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) లీలత.

నేటినుండి గురువారం వరకు

ప్రతిరోజు మ॥ 12-00 గం॥

ప్రత్యేక ఆట

శ్రీ తిరుపతమ్మ కథ

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, రమణారెడ్డి.

ఆషా టాకీస్

కాలిబండ, హైదరాబాద్

నేటి నుండి గురువారం వరకు

ప్రతిరోజు ఉ॥ 11-30 కు

ప్రత్యేక ఆట:

అన్నా చెల్లెలు

తా॥ దేవిక, నాగయ్య, రాజనాల, చలం.

కమల్- కాదర్‌ఘాట్, హైదరాబాద్

4వ సంయుక్త వారం

ప్రతిపాట, ప్రతినృత్యం ప్రేక్షకులను ఆకర్షించుచున్నది.

శ్రీ పిక్చర్స్:

సహేలి

తా॥ ప్రదీప్‌కుమార్, కల్పన, విజయచౌదరి, రాజేంద్రనాథ్, సులోచనాచటర్జీ, బాల్లు.

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

రాయల్ మనోహర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు హబీబ్-వాంబేడ్

—జగత్ పిక్చర్స్ రిలీజ్.

6వ సంయుక్త వారం




అశోక్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మోహన్ - నిజామాబాద్

19వ వారం

రీగల్ - హైదరాబాదు

ప్రతిరోజు 5-30, 9-00

8వ సంయుక్త వారం

ప్రసాద్ ప్రొడక్షన్స్:

ఇల్లాలు (కలర్ బ్లాక్ & వైట్)

దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్‌రావు

సంగీతం: కె. వి. మహాదేవన్

పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్

కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకటరమణ

తా॥ నూతన నటుడు కె. వి. భాగేశ్వరరావు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, వాసంతి, చలం.

కమల్ - హైదరాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

4వ వారం శ్రీ నివాస్ - వరంగల్

26-11-65 నుండి: తీరంచాట్ - కరీంనగర్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

6వ సంయుక్త వారం

అంజలీదేవి సమర్పించు చిన్నీ బ్రదర్స్ వారి:

సతీ సక్కుబాయి

తా॥ అంజలీదేవి, రంగారావు, శాంతారావు, సూర్యకాంతం, గుమ్మడి, రేలంగి, గిరిజ.

సాగర్ హైదరాబాద్ అంజలి సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 ఆటలు: 2-15, 6-00, 9-30

—వాణి రిలీజ్



## ముద్రణకు టెండర్

### ఆంధ్రప్రదేశ్ టెక్స్‌ట్ బుక్ ప్రెస్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇంగ్లీషు, హిందీలో మూడు 19 లక్షల పుస్తకముల ముద్రణకై డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ టెక్స్‌ట

## కాశ్మీరీలదు పాకిస్తాన్ ఒక నరకం

పాక్ దురాక్రమణపట్ల ముస్లిమ్ నాయకుల తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, నవం 22

పార్లమెంటు కాశ్మీరీ నాయకుడు మఫ్టీ మహమ్మద్ సయీద్ అనంతనాగ్‌లో జరిగిన బ్రహ్మాండమయిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కాశ్మీర్ ప్రజలపట్ల పాకిస్తానుకు దయాదాక్షిణ్యాలు ఎటువంటి పాలకూతి లేదని అత్యంత రమణీయమైన కాశ్మీర్‌లోయను తీవ్రవిధంగా ఆక్రమించుకోవాలని పాకిస్తాన్ ఎత్తులు వేస్తున్నదని, కాశ్మీర్‌లో ఒక్క అంగుళము సేలకూడా శత్రువులకు దక్కనివ్వేదిలేదని ఉద్ఘాటించారు.

కాశ్మీర్ ప్రజలు జాగ్రత్తగా అన్ని విషయాలూ ఆలోచించుకొని భారతదేశంలో చేరాలని నిర్ణయించుకొన్నారనీ, ఇక ఈ నిర్ణయానికి తిరుగులేదనీ పార్లమెంటులో ఏకతీ కూడా ప్రజాభీష్టాన్ని మార్చలేదనీ ఆయన అన్నారు. మెరుగుపరచబడిన కాశ్మీర్ ఆర్థిక పరిస్థితినిగురించి వివరిస్తూ మహమ్మద్ సయీద్ కాశ్మీర్ ప్రజల ఆర్థికాభివృద్ధికోసం, సంక్షేమాభివృద్ధికోసం భారతప్రభుత్వం కొన్ని కోట్లు వ్యయపరచిందని ఆయన అన్నారు. పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభం ఎదుర్కొనవలసి వస్తున్నదనీ ఆటువంటి పాకిస్తాన్ ఎవరి కయినా ఎటువంటి ఉపకారమైనా చేస్తుందని ఆశించే అవకాశం లేదని ఆయన వివరించారు. ఈ సమావేశములో మరో ప్రముఖ కాశ్మీర్ ప్రజానాయకుడు మొహియొద్దీన్ భారతదేశం కాశ్మీర్ ప్రజల పాలిట స్వర్గమనీ, పాకిస్తాన్ కాశ్మీరీలపాలిట నరకమనీ. ఇటీవల హజ్రత్‌బల్ కనుమ ప్రాంతానికి విముక్తి కలిగినతర్వాత ఈ విషయము ఋజువయ్యిందనీ కాశ్మీరు ప్రజలు ఎవ్వరూకూడా స్వర్గాన్ని విడిచిపెట్టుకొని నరకానికి వెళ్ళరని అన్నారు.

## టెలిఫోన్ల మూలముగా రూ॥ 3.90 కోట్లు ఆదాయం

న్యూఢిల్లీ, నవం 22

ఈదేశ ఇక్కడ జరిగిన కమ్యూనికేషన్ల శాఖ శాలూకు పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సమావేశంలో కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా 1965 ఏప్రిల్ 1 వ తేదీ వరకు టెలిఫోన్ల శాఖకు రూ॥ 3.90 కోట్లు ఆదాయం వచ్చిందనీ, ఇందులో 45.9 శాతం ప్రైవేటు టెలిఫోను చందాదారుల మూలముగా లభించిందనీ, అస్సాముకూ, దేశములో మిగతా ప్రాంతాలకూ మధ్య కమూనికేషన్ సౌకర్యాలు కల్పించేందుకు ఉద్దేశించి మైక్రోవేవ్ ప్రాజెక్టు శీఘ్రంగా అమలు జరుగుతున్నదనీ తెలియచేశారు. యీ ప్రాజెక్టు కింద కలకత్తా, అసన్‌సోల్ కటిహార్, సిలిగురి, డార్జిలింగ్, కూచ్ బీహార్ షిల్లాంగ్, గౌహతి, తేజపూర్ జోర్హాట్, తిన్‌సుకియా, దిబుగర్‌ల మధ్య ఇటువంటి కమ్యూనికేషన్ సౌకర్యాలు ఏర్పడతాయి. ఈ ప్రాజెక్టు కింద 1,900 కి.మీ. మీటర్ల దూరము కమ్యూనికేషన్ లైన్లు మొదలైనవి నిర్మించడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు 1966 అక్టోబరులోగా పూర్తి కాగలదని ఆశించబడుతోంది.

---

## కరీంనగరంలో ఎస్.ఆర్.ఆర్. కాలేజీలో రోటరీ గవర్నరు పర్యటన

(గోలకొండపత్రిక ప్రతినిధి)

కరీంనగరం, నవం 22

కరీంనగరం యస్. ఆర్. ఆర్. కళాశాలలో రోటరీక్లబ్ పక్షమున జరిగిన సమావేశములో క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎస్. నాగభూషణం అధ్యక్షత వహించారు. శ్రీ బి. చలపతిరావు (ప్రిన్సిపాల్ ఎస్ ఆర్ ఆర్ కాలేజీ) ప్రసంగించినతరువాత ముఖ్య అతిథి శ్రీ రాబెరియన్ యస్ దత్ (గవర్నర్) ప్రసంగిస్తూ పర్యటనలో రోటరీక్లబ్బులు వివిధదేశాలలో ఏ విధముగ సేవచేస్తున్న విషయమును వివరించారు. ఈసందర్భమున క్రొత్తగా రోటరీక్లబ్ సభ్యులుగా చేరిన జిల్లా కలెక్టర్ శ్రీ సి. బి. రావ్, శ్రీ బాల్ రెడ్డి, శ్రీ కృష్ణారెడ్డి గారలకు రోటరీగవర్నర్, రోటరీ గంధములను బహూకరించారు. వారు తమ యథోచిత సేవచేయగలమని తమ సమాధానము తెలిబుచ్చారు. గౌరిశెట్టి తిరుపతి (రోటరీక్లబ్ సెక్రటరీ) కృతజ్ఞతాభివందనములు తెలిపినతరువాత, జాతీయగీతముతో కార్యక్రమము ముగిసినది.

## ఆహారస్వయంసమృద్ధి, దేశ రక్షణ

అవిభాజ్యమైన కార్యక్రమమని శ్రీ నందా

పాట్నా, నవం 22

ఆహార విషయంలో స్వయం సమృద్ధిని సాధించాలనీ, దేశ రక్షణకూడా అవిభాజ్యమైన కార్యక్రమమని కేంద్ర హోంశాఖామంత్రి శ్రీ జి ఎల్. నందా అన్నారు.

బీహార్ లాల్ బహదూర్ శాస్త్రి భారత సేవక్ సమాజ్ వారు రెండు రోజులపాటు జరుపనిశ్చయించిన ఆహారోత్పత్తిసమావేశానికి ప్రారంభోత్సవం జరుపుచందర్భాన శ్రీనందా పైవిషయాన్ని వెల్లడి చేస్తూ. మనము అధికాహారోత్పత్తికి కృషిచేస్తూ మనదేశంలో ఉత్పత్తి గు ఆహార పదార్థాలమీదనే మనం ఆధారపడతామని, విదేశాల నుండి బిక్షమడిగుమతి చేసుకోమని దేశప్రజలందరూ నిర్ణయం చెయ్యాలని, దీనిని సాధించుటకు అవసరమైతే ఉపవాసాలు కూడా చెయ్యాలని ఉద్బోధించారు.

+—

## కేంద్ర గిడ్డంగి సంస్థ కృషి

న్యూఢిల్లీ, నవంబరు 22

దక్షిణ భారతదేశంలో బియ్యం కొరతను నివారించేందుకు తగు మొత్తాలలో ఆహార ధాన్యాలను నిలువచేసేందుకు గిడ్డంగులు నిర్మించడం కేంద్ర గిడ్డంగి సంస్థ వర్తమాన సంవత్సరంలో పాగించిన కృషిలో ప్రధానాంశమనీ, మొత్తం 5 లక్షల 15 వేల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను నిలువ చేసేందుకు మద్రాసు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గిడ్డంగులు నిర్మించబడుతున్నాయనీ, యీ నిర్మాణ కార్యక్రమం ఆహార ధాన్యాల ధరల స్థిరీకరణకు దోహదం చేస్తుందనీ యీరోజు యిక్కడ జరిగిన కేంద్ర గిడ్డంగి సంస్థ తృతీయ వార్షిక సర్వసభ్య సమావేశంలో అధ్యక్షోపన్యాసమిస్తూ యీ సంస్థ అధ్యక్షులూ, కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి అయిన శ్రీ ఎ. ఎల్. డియాస్ తెలియచేశారు.

ఈ సంస్థ చేపట్టిన గిడ్డంగి నిర్మాణ కార్యక్రమాన్ని సమీక్షిస్తూ ఆయన యిలా అన్నారు: "మద్రాసు రాష్ట్రంలో నాలుగు కేంద్రాలలో మొత్తం 2 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను నిలువచేయగల గిడ్డంగులు నిర్మించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో 17 కేంద్రాలలో గిడ్డంగులను నిర్మించే కార్యక్రమం సాగుతోంది. వాటిలో 3 లక్షల 15 వేల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను నిలువచేయ వీలుంది".

## పాకిస్తాన్ పత్రికల దుష్ప్రచారం

న్యూఢిల్లీ, నవంబర్ 22

కరాచీనుంచి వెలువడుతున్న "మార్నింగ్ న్యూస్" పత్రికకు భారతదేశంలో విలేఖరిగా పనిచేస్తున్న, టోనీ మస్కారెన్హాస్ పాకిస్తానుకు తిరిగి వెళ్ళిపోయేముందు యీ కట్టుకథను ఆ పత్రికకు పంపారు: "ఉన్నత భారత సైనికాధికారులుగల ఒక విమానాన్ని పరిహద్దు దాటించి పాకిస్తానుకు మళ్ళించ ప్రయత్నించిన భారత వైమానిక దళం విమాన చోదకుని భారత వైమానిక దళం అధిపతి, ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్ కాల్చివేసారు. భారత వైమానిక దళంలో పనిచేస్తున్న ఆ విమాన చోదకుడు భారత ఉపరాష్ట్రపతి, డాక్టర్ జాకీర్ హుస్సేన్ కుమారుడు" ఈ వ్యాసం ఆ పత్రిక నవంబరు 18 వ తేదీ సంచికలో ప్రచురితమయింది.

ఈ వార్త నిజంకాదనీ, కట్టుకథ అనీ ఆ విలేఖరే ఆ వ్యాసం లో నే పేర్కొన్నారు. కాని ఢిల్లీలో యీ వార్త ప్రచారంలో వుందని ఆయన ఆ వ్యాసంలో వ్రాశాడు. ఇది కూడా అభూత కల్పనే. భారతదేశానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ పత్రికలు నిరంతరం సాగిస్తున్న దుష్ప్రచారానికి యిదొక మచ్చుతునక.

---

## ఆసియా, ఆఫ్రికా దేశాలను వంచించిన చైనా

దక్షిణాఫ్రికాతో వాణిజ్య సంబంధాలు పెంపొందించడ

ద్వారా

న్యూఢిల్లీ, నవం 22

ఆఫ్రికాతో ఆర్థికమైన వాణిజ్య సంబంధమైన ప్రయోజనాలను పొందాలనే ఉద్దేశంతో చైనా, దక్షిణాఫ్రికాలో ఆఫ్రికన్ వ్యతిరేక ప్రభుత్వంతో వాణిజ్య సంబంధాలను యేర్పాటు చేసుకోటానికి కూడా సిద్ధపడింది. చైనా, దక్షిణాఫ్రికాల మధ్య వ్యాపారము, 1960నుంచి బాగా పెంపొందిందని అంతర్జాతీయ ఆర్థిక నిధి నివేదికలను బట్టి తెలుస్తున్నది. ఆఫ్రికన్ ప్రజల పోరాటాన్ని బలపరుస్తున్నట్టు, దక్షిణ ఆఫ్రికాలో ఆర్థిక, వాణిజ్య సంబంధాలను తెగతెంపులుచేసుకున్నట్టు, చైనా, 1960లోనే మొదటిసారిగా ప్రపంచానికి ప్రకటించింది. చైనా దక్షిణ ఆఫ్రికాల మధ్య 1961 లో 8 లక్షల పౌండ్ల విలువకు వ్యాపారం కొనసాగగా, 1964లో అది 70లక్షల పౌండ్లకు పెరిగింది.

కెన్యా జాతీయసభలో ప్రసంగిస్తూ ఆ ప్రభుత్వంలో వాణిజ్య, పరిశ్రమల శాఖమంత్రి, "స్వాతంత్ర్యాన్ని కాపాడుకున్నామని చెప్పుకొని దక్షిణ ఆఫ్రికాతో వ్యాపారం జరపటం తప్పు, అదేశంతో వ్యాపారం జరుపుతూ ఆఫ్రికాలో అటువంటి వ్యాపార సంబంధాలు లేని ఇతర దేశాలను మోసగించటం మరీఘోరం" అనిఅన్నారు.

దక్షిణ ఆఫ్రికాలో చైనా వ్యాపారానికి సంబంధించిన వివరాలను తెలుపుతూ కెన్యాలో వాణిజ్య, పరిశ్రమల శాఖమంత్రి. దక్షిణ ఆఫ్రికాతో వ్యాపారం జరపటంలో చైనా, ఆ దేశంతో దక్షిణ ఆఫ్రికాలో వ్యాపారము నిషేధిస్తూ నియమించిన నిబంధనలను ఉల్లంఘించటమే గాకుండా దక్షిణ ఆఫ్రికా విదేశమారక ద్రవ్యాన్ని అధికముగా ఆర్జించటానికి సహాయపడింది.అన్నారు. దీనికి అనేక ఉదాహరణలను కూడా ఆయన సూచించారు.

....+

## భారతదేశానికి జపాన్ ఆర్థికసహాయంవిడుదల

టోకియో, నవంబరు 22

ఇండియా- పాకిస్తాన్‌లకు ఈ సంవత్సరాంతం లోపుగా సంప్రదింపులు సంతృప్తికరముగా జరిగిన యెడల మారక ద్రవ్యంలో (జపాను మారక ద్రవ్యం) వాణిజ్య ఋణాలు అందజేయబడగలవని జపాన్ ప్రభుత్వ విదేశ శాఖాలయము వారు తీర్మానించినట్లుగా ఆదేశ వార్తాసంస్థక్యూడో తెలియజేసింది.

జపాన్ ఇండియాకు60,000,000 డాలర్లకు సమానమగు ఋణాన్ని, పాకిస్తాన్‌కు 30,000,000 డాలర్లకు సమానమగు ఋణాన్ని యివ్వదలిచింది. ఈ ఋణాలు ఈ దేశాలకు ఇంతకుపూర్వమే అందియుండవలసింది, కాని గతసెప్టెంబరులో కాశ్మీరువిషయము ఈ రెండుదేశాలకు సంఘర్షణ ఏర్పడినందున ఇది నిలుపుదల చేయడమైందని వారన్నారు.

ఇండియా- పాకిస్తాన్ దేశాలకు సహాయము చేయు కన్సార్టియం సభ్యులుకాన జపాను ఇంతవరకు ఇండియాకు 285,000,000 డాలర్లు పాకిస్తాన్‌కు 105,000,000 డాలర్లు ఋణముకింద యిచ్చియున్నది.

ఇటీవలి సంప్రదింపుల వల్ల జపాను మనదేశానికి ఋణాలిచ్చు విషయంలో చిత్రించిన ఆంక్షలు తొలగించారని తెలుస్తున్నది. టోకియోలో మన రాయబారి శ్రీ బి. యస్. పాచ్ బి. తియాబ్జి ఈనెల 19వతేదీనజపాన్ విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ సతోషి మోరాను కలిసికొని మన ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి త్వరలో నే జపాను సందర్శించనున్నారని, మాజీ ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ కూడా ఈనెల 22వతేదీ జపాన్ రానున్నారని తెలియజేశారు.

జపాను విదేశ శాఖాలయం వారు వాణిజ్య పరిశ్రమల అంతర్రాష్ట్ర మంత్రిత్వ శాఖలో, ఆర్థిక మంత్రిత్వ శాఖతో సంప్రదించి, భారతీయ అధికారులు జపాను దేశాన్ని సందర్శించులోపుగా మనకు ఋణాన్ని విడుదల చేయు విషయానికి తుదిమెరుగులు దిద్ద నిర్ణయించారు. పాకిస్తాన్ విషయంలో కూడా ఇదే రీతిని వ్యవహరిస్తారు. ఈ రెండు దేశాలకు ఋణాలిచ్చు విషయంలో వీరు ప్రపంచ బ్యాంకు ఆమోదం పొందుతారు.

## బ్రిటన్ నుంచి ఎగుమతులు

లండన్, నవంబరు 22

1964 లో మొదటి పది నెలలలో కంటే 1965 లో మొదటి పది నెలల్లో బ్రిటన్ నుంచి ఎగుమతులు నూటికి ఆరున్నర వంతులు ఎక్కువైనవి. వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ డగ్లస్ జే లండన్‌లో నిన్న ఈ సంగతి చెప్పారు.

పారిశ్రామిక వేత్తల విందు సమావేశములో ప్రసంగిస్తూ శ్రీ జే ఇట్లా అన్నారు: "ఈ సంవత్సరం జూలై నుంచి అక్టోబరు వరకూ బ్రిటన్ నుంచి ఎగుమతులు పైనవివరించిన దానికంటే కూడా ఎక్కువగా జరిగినవి, పారిశ్రామిక వేత్తలూ, ప్రభుత్వ ఎగుమతుల విభాగమూ ఈ సంవత్సరం చేసిన కృషి యీ విధంగా ఫలించినది. సంతోషం కలిగించే ఫలితమిది."

---

## బాన్స్‌వాడలో రైఫిల్ శిక్షణ శిబిరం

(గోలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాద్, నవం 22

ఈమధ్య బాన్స్‌వాడ పంచాయత్ సమితి ఆధ్వర్యములో రైఫిల్ శిక్షణ శిబిరమునకు జిల్లా కలెక్టర్ శ్రీ వీర రాఘవన్ ఐ. ఎ. యస్. ప్రారంభోత్సవము చేస్తూ రక్షణ కృషికి ప్రజలు గట్టిగా కృషిచేయవలయుననీ, రైఫిల్ శిక్షణను పొందవలయుననీ ఆయనతమ ప్రసంగంలో పేర్కొన్నారు.

జిల్లాపోలీసుసూపరిన్ టెండెంట్ శ్రీ మున్నిస్వామి ఉపన్యసిస్తూ ప్రజలు ఉత్సాహముతో ఇట్టి శిక్షణ పొందవలయుననీ. జిల్లాలో మూడు శిబిరములను ఏర్పాటు చేయుచున్నామనీ, బాన్స్‌వాడ సమితి ప్రథమముగా ముందుకు వచ్చినందుకు ఆయన అభినందించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. ఆ. రాజారెడ్డి మాట్లాడుతూ ఆహార కొరతను దృష్టిలోవుంచుకొని రైతులు పంటలను ఎక్కువగావండించుటకుకృషి చేయవలయునని ఆయనవిజ్ఞప్తిచేశారు.

బంగారు బాండ్లయందు ఈ దినువారు బంగారంను మదుపు పెట్టారు బాన్స్‌వాడ ఎం. ఎల్. ఎ. శ్రీ బి. శ్రీనివాస్‌రెడ్డి, బి. గంగారెడ్డి ఒక్కొక్కరు 250 గ్రాములు, గి. రామయ్య, గంగిశెట్టి రాజయ్య, శ్రీ శాబొద్దీన్‌లు తలా 50 గ్రాములు, శ్రీ చంద్రసర్పంలు 40 గ్రాములు, రుద్రంగి శివరాములు, 30 గ్రాములు, శ్రీయుతులు మహమ్మద్ అతాఉల్లా, గంగాధర్, తలా 25 గ్రాములు. వీరయ్య 20, లక్ష్మారెడ్డి 20, బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారి 25 వెంకటరామయ్య 15, డా॥ గుండెరావు, డిప్యూటి తహశీల్‌దార్, గోవిందరావు, డా॥ మధుసూదన్ రావు డా॥ రామేశ్వర్ రావు, డి. రాంరెడ్డి, గంగారెడ్డి, కృష్ణారెడ్డి, నర్సారెడ్డి, కొర్ల గంగారెడ్డి, సంగారెడ్డి తలపది గ్రాములు ఇచ్చారు.

---

## శ్రీ కాశీ పత్యవధానులుగారికి సన్మానము

మంగళగిరి, నవం 22

కవిశేఖర చిత కవితా ధురీణులు, గద్వాల మాజీ ఆస్థాన కవులు నిరోష్ఠ్య నిర్వచన హరిశ్చంద్రోపాఖ్యాన సారంగధరీయ త్యర్థి కావ్య ప్రణేత గంధకర్తలగు శ్రీ పోతూరి కాశీ పత్యవధానుల గారికి కళాధనంద శిల్పాశ్రమములో ఇటీవల సన్మానము జరుపబడినది. ఈ సభకు తత్వానంద శిల్ప ప్రధాన నిర్వాహకులగు శ్రీ చిరాపూరి నాగభూషణాచార్యులుగారు అధ్యక్షత వహించారు. తత్వానంద శిల్పాశ్రమ కార్యమంత్రి వెంకటసుబ్బయ్య చౌదరి ఓరియంటల్ హైస్కూలు ప్రధానాధ్యాపకులగు శ్రీ కనగవాలి నాగలింగాచార్యులుగారు స్వాగత వచనములు పలికారు. ఆశ్రమ కార్యదర్శి అగు శ్రీ కోట వెంకటేశ్వర్లు దుశ్శాలువలతో కవిగారిని సన్మానించి సన్మాన పత్రమును సమర్పించిరి. శ్రీ కవిగారు బాల బాలికలకు సులోధకమగునట్లు తమ చిత కవితా రీతులను వినిపించి సభికులను ముగ్ధులను గావించిరి. వారు రచించిన పెక్కు గ్రంథములలోగల పద్యముల చదువుచూ రెండు మూడు అర్థముల వివరించిరి. ఒక పద్యమునకు 32 అర్థములతెప్పి సభికులను ఆశ్చర్య పరచిరి వందన సమర్పణతో సభ ముగిసినది.

---

## అఖిలభారత టెన్నిస్ క్రీడలు

కలకత్తా, నవం 22

అఖిలభారత టెన్నిస్ సంఘం అధ్యక్షులు శ్రీ సుమంత్ మిశ్రా టెన్నిస్ ఆటగాళ్ళ అఖిలభారత క్రీడలను 1965-66వ సంవత్సరానికి ప్రకటించారు. ఆటగాళ్ళ క్రీడలు ఈ విధముగా వున్నాయి:-

పురుషులు: 1 ఆర్. కృష్ణన్ 2 జైదీప్ ముఖర్జీ, 3 విజయ్‌లాల్ 4 ఎస్. పి. మిశ్రా (హైదరాబాదు), 5 ఆర్. వెంకటేశన్ 6 శ్యామ్ మిశ్రా, 7 వినయ్ భావన్.

మహిళలు:- 1 నిరుపమాసంత్ 2 లక్ష్మీమహాదేవన్, 3 జేగం ఎఫ్. టి. ఖాన్, 4 మిస్ ఎస్. మూర్తి, 5 విలా పంజాబీ

బాలురు:- 1 సి. బలరామ్, 2 సి. జి. టి. భూపతి, 3 ఎస్. సింగ్.

బాలిక "ఎ" ఎస్. ముఖర్జీ. జి. మిశ్రా, అమృత్‌రాజ్.

సంఘం కార్యదర్శి శ్రీనరసింహారావు ప్రకటించిన క్రీడల సవరించిన ద్వితీయ క్రీడ ఎస్. ఎస్. మిశ్రాకు లభించగా తృతీయ క్రీడ శ్రీనివాసరావు (నర్సారావుపేట)కు వచ్చింది.

మహిళల విభాగంలో ప్రథమ స్థానం రేఖ మిశ్రాకుదక్కింది.

జూనియర్స్ విభాగంలో ఈ క్రీడలు ఈ విధంగా వున్నాయి:-1, శంభూనాథ్ మిశ్రా, 2. సత్యనారాయణ రావు, 3. శ్రీనివాసరావు.

## క్రీడారంగం

### నెహ్రూ స్మారక బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్:

ఖన్నాకు ఘనవిజయం

న్యూఢిల్లీ, నవం 22

ఇక్కడ ఉత్తర రైల్వే హాలులో గత సాయంత్రం జరిగిన నెహ్రూ స్మారక బాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్ సింగిల్స్ ఫయినల్స్‌లో పంజాబుకుచెందిన 22 సంవత్సరాల యువ ఇంజనీరు దినేష్‌ఖన్నా, మలేషియా ఆటగాడు యూచెంగ్ హో పై 9-15, 15-11, 15-11 స్కోరుతో ఘన విజయము సాధించాడు. గత ఆదివారం లక్నోలో జరిగిన ఆసియా బాడ్మింటన్ పోటీల్లో కూడా ఖన్నా ఛాంపియన్ షిప్‌ను సాధించడం జరిగింది.

మిగతా పోటీఫలితాలు ఈ విధంగా వున్నాయి:-

పురుషుల డబుల్స్:- యూచెంగ్ హో, టన్ యూఖాన్ (మలేషియా) లు ఏ. కె. సేన్ సతీష్ భాటియాలను ఓడించారు. స్కోరు: 15-10, 15-4.

మహిళలసింగిల్స్:-మిస్ యు.స్మిత్ (ఇంగ్లాండు) మిస్ జైర్ స్టోక్ (ఇంగ్లాండు పై) విజయం పొందింది. స్కోరు: 11-9,11-2.

జూనియర్స్ సింగిల్స్:- గౌతమ్ ఠాకర్, శామ్ సెఖాడి (థాయ్‌లాండ్) పై 15-12, 15-8 స్కోరుతో నెగ్గాడు.

మిక్స్‌డ్ డబుల్స్:- యూచెంగ్ హో మిస్ మీనా పాలు, వంతూనకేర్. మిస్ అచలా కర్నిక్‌లను ఓడించారు, స్కోరు: 15-6,15-12.

మహిళలు డబుల్స్:- మిస్. ఏ. జైర్ స్టోక్ మిస్ యు. స్మిత్ (ఇంగ్లాండు)లుమిస్. ఎస్. లాండ్‌క్లమ్, మిస్. బి. లైక్‌టాంగ్ (థాయ్‌లాండ్) లను ఓడించారు స్కోరు:. 15-7, 18-15, 18-13

---

### నగరంలో జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్స్

జబల్పూర్, నవం 22

పద్నాల్గవ జాతీయకబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు హైదరాబాదులో ఆనవరి 12నుంచి 16 వరకు జరుగనున్నట్లు భారత కబడ్డీ సమాఖ్య కార్యదర్శి శ్రీఎస్. కె. తుపే ఇక్కడ తెలియచేశారు. ×....

### అంతర్కళాశాలల క్రికెట్

న్యూసైన్స్‌కాలేజికి విజయం

హైదరాబాదు, నవంబరు 22

ఇక్కడ ఉస్మానియా విశ్వవిద్యాలయ మైదానంలోజరిగిన అంతర్కళాశాలల క్రికెట్ టోర్నమెంటు మొదటి రౌండు న్యూస్‌లో న్యూసైన్స్ కళాశాలజట్టు సైఫాబాదు. కళాశాల జట్టును ఓడించింది.

స్కోరు వివరాలు:- న్యూ సైన్స్ కళాశాల 346 ( మూడు వికెట్లకు డిక్లేర్ చేయగా) సైఫాబాదుకళాశాల 84. న్యూసైన్స కళాశాల జట్టులోని జి.మోహన్, కలీముల్‌హక్‌లు బాటు కాకుండా వరుసగా 112, 107 పరుగులుచేయటం ఈ మ్యాచ్‌లో ముఖ్య విశేషం.

### అంతరపాఠశాలల క్రికెట్:

ఆల్ పెయింట్స్‌కు బహుమతి

జాబితా

ఇక్కడ ముగిసినఅంతర పాఠశాలల క్రికెట్ టోర్నమెంటు ఫయినల్స్ మ్యాచ్‌లో ఆల్ పెయింట్స్ హయ్యర్ సెకండరీ పాఠశాలజట్టు లిటిల్ ఫ్లవర్ హయ్యర్ సెకండరీ పాఠశాల జట్టును 128 పరుగులతో ఓడించి బహుమతి జాబితాని తిరిగినాలుగవ పర్యాయం గెలుచుకున్నది.

తుది స్కోరు వివరాలు ఈ విధంగా వున్నాయి:- ఆల్ పెయింట్స్: 220 152, లిటిల్ ఫ్లవర్: 41,168.

### బెహముద్దౌలా క్రికెట్

ఉస్మానియా, ఎస్.బి.హెచ్. జట్టు సెమీ ఫయినల్స్ ప్రవేశం

ఉస్మానియా విశ్వవిద్యాలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు జట్లు తమ మొదటి ఇన్నింగ్స్ అధిక్యాన్ని పురస్కరించుకొని బెహముద్ దౌలా క్రికెట్ టోర్నమెంటు సెమీ ఫయినల్స్‌కు చేరుకున్నాయి.

ఉస్మానియా విశ్వవిద్యాలయ మైదానంలో జరిగిన ఒక క్వార్టర్ ఫయినల్ మ్యాచ్‌లో స్థానిక జట్టు, ఎతిరాజ్ క్లబ్ జట్టును ఓడించగా, ఆర్. ఆర్. సి. మైదానములోజరిగిన మరో క్వార్టర్ ఫయినల్ మ్యాచ్‌లో ఎస్.బి.హెచ్. జట్టు డెక్కన్ బ్లూస్ జట్టును ఓడించింది.

### మహిళల బాస్కెట్ బాల్ జట్టు

బెంగుళూరులో జరుగుతున్న అంతర్విశ్వవిద్యాలయ బాస్కెట్ బాల్ మహిళల ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనే ఉస్మానియా విశ్వవిద్యాలయ మహిళల జట్టుకు మహిళా కళాశాలకు చెందిన కె ఫర్నాండెజ్ నాయకత్వం వహిస్తుంది. ఈజట్టులో ఇంకా తొందరపేర్కొన్న వారు పాల్గొంటారు.

నసీమ్ అన్సారి, భారతి, ఫాతిమా, ముజఫర్ బి, రుద్దిన్, తలత్‌సాల్మా, రమ (మహిళా కళాశాల). సధూప్, బదర్ పర్వీను (నిజాం కళాశాల).

శ్రీమతి ఫాతిమా అస్గర్ అలీ మేనేజరుగా వ్యవహరిస్తారు.

---

### రాష్ట్ర టెన్నిస్ ఆటగాళ్లకు క్రీడలు

హైదరాబాదు, నవం 22

ఆంధ్రప్రదేశ్‌లో నెం. 1 టెన్నిస్ ఆటగాడుగా ఎస్.వి.మిశ్రా పేర్కొనబడినాడు ఆంధ్రప్రదేశ్ లాన్ టెన్నిస్ సంఘం కార్యదర్శి శ్రీనరసింహారావు ప్రకటించిన క్రీడల సవరించిన ద్వితీయ క్రీడ ఎస్. ఎస్. మిశ్రాకు లభించగా తృతీయ క్రీడ శ్రీనివాసరావు (నర్సారావుపేట)కు వచ్చింది.

మహిళల విభాగంలో ప్రథమ స్థానం రేఖ మిశ్రాకుదక్కింది.

జూనియర్స్ విభాగంలో ఈ క్రీడలు ఈ విధంగా వున్నాయి:-1, శంభూనాథ్ మిశ్రా, 2. సత్యనారాయణ రావు, 3. శ్రీనివాసరావు.


ప్రేక్షకులదే థియేటర్లు నిండిపోవుచున్నవి

జెమినీ వారి మహత్తర తెలుగు చిత్రం

ఆడబ్రతుకు

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య
సంగీతం: విశ్వనాథన్ రామమూర్తి
పాటలు: సి. నారాయణరెడ్డి, ఆచార్య ఆత్రేయ
పాటలు: ఆచార్య ఆత్రేయ

దీపక్ - హైదరాబాద్ సుచిత్రా - సికింద్రాబాద్

వేళ: 3 ఆటలు: 2-45, 6-00, 9-30

మొదటి 4 వారములు ఉచిత ప్రవేశములు లేవు

రాజరాజేశ్వరి-వరంగల్

26-11-65 శుక్రవారం మ॥ 12-15కు

గొప్ప విడుదల

యువతీ యువకుల హృదయాల కిప్పుడే మహత్తర సన్నివేశాలుగల ప్రణయగాథా చిత్రం,

హీరన్ ఖన్నా:

జబ్ జబ్ ఫూల్ ఖిలే

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: సూరజ్ ప్రకాష్
నిర్మాణం: చేతన్
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

తా: నంద, శశికపూర్, ఆగ, బి. బి. థల్లా, షమ్మి, జెబిఫరీద.




దిల్షాద్ - హైదరాబాద్ అలంకార్ - నిజామాబాద్

నవంబర్ 26 శుక్రవారంనుండి 28 ఆదివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30

మరియు ప్రకాష్-గుల్బర్గా

-దిల్షాద్ రిలీజ్

26-11-65 శుక్రవారం మ॥ 11-30కు

గొప్ప విడుదల

గోవా స్వాతంత్ర్యపోరాటంలో జాత్యాభిమానం, ధైర్యసాహసముల చిత్రీకరించిన అసమాన మహోజ్వల గాథాచిత్రం

ఫిల్మాలయా సమర్పించు,

నానో ఫిలిమ్స్:

తూహీ మేరి జిందగి

తా: కమ్ముతనటులు: దేవీ ముఖర్జీ, నివేదిత, సలోమి, దర్శన్, లతాసిన్హా, అమర్, జాగిర్దార్.

నిర్మాత: ఎస్. ముఖర్జీ

రచన, సంగీతం: దర్శకత్వం: రానోముఖర్జీ

అశోక్ - హైదరాబాద్

ప్యారడైజ్ - సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారము 4 ఆటలు: 11-30, 2-45, 6-00, 9-30

— మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్

26-11-65 శుక్రవారం ఉ॥ 11-30కు

గొప్ప విడుదల

ఓడలు పులిపంపేసే అత్యద్భుత సాహసోపేత పోరాటంగల వినోదాత్మక చిత్రం.

శివశక్తి మూవీస్:

పక్కలో బల్లెం

(తెలుగు)

తా: శాంతారావు, నాగభూషణం బాలకృష్ణ, రాజబాబు, ఝల్లిపాల, ఎ. వి. సుబ్బారావు. జోగారావు, రాజశ్రీ.

నిర్మాత: డి.బి.నారాయణ
దర్శకత్వం: యస్.ఆర్. పుట్టన్న
సంగీతం: కోదండపాణి

ప్రభాత్ - హైదరాబాద్ మనోహర్ - సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 11-30, 2-30, 6-00, 9-30

మరియు మార్కండేయ - వరంగల్ అశోక్ - నిజామాబాద్

-ఈస్టిండియా రిలీజ్


Edited printed and published by N. Narotham Reddy B. A.
for the Golkonda Publication Ltd Hyderabad A. P.